నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ ఇంటింటీ ప్రచారం



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చుకంపేట గ్రామపంచాయతీలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి మన ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్ల మెంటుకు పంపాలన్నారు.కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శివకుమార్,ఉపాధ్యక్షులు చెన్నకేశవులు, ఎండీవహాబ్, యాదయ్య,నర్సింహా,గణేష్ పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు ఘన సన్మానం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని జామియ మజీద్ లో శుక్రవారం జుమా నమాజ్ అనంతరం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది పవిత్ర హజ్ యాత్ర కు వెళుతున్న పలువురు యాత్రీకులను ఘనంగా సన్మానం చేశారు. యాత్రీకులను మహెరుమాలు పూల మాలలతో సత్కరించారు. ప్రతినిధులు మాట్లాడుతూ తమ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది హజ్ యాత్ర చేస్తున్న వారిని ఘనంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. హజ్ యాత్రలో దేశ ప్రజల క్షేమం కోసం ప్రార్ధించాలని కోరారు. కార్యక్రమంలో మతపెద్ద మౌలానా సఫీర్ అహ్మద్, మజీద్ కమిటీ అధ్యక్షులు అహ్మద్ సనా, ఉపాధ్యక్షులు అమీనుద్దీన్, కార్యదర్శి అబ్దుల్ జకీ, మహ్మద్ ఇసాక్, సుల్తాన్ అలీ, కలీం, జహంగీర్ పాషా ఖాద్రీ, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

పేటలో జనసముద్రమైన మోడీ జనసభ



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

ఈనెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం జనసభ ను ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ జనసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరై ప్రసంగించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా భారత దేశంలో నరేంద్ర మోడీ పాలన కొనసాగుతుందని ఏ గ్రామానికి వెళ్లిన మోడీ మోడీ అని ప్రజలు అంటున్నారని అన్నారు. కారణజన్ముడు భారత ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. పొరుగు దేశాలలో గుబులు పుట్టిస్తున్న నరేంద్ర మోడీ మూడవసారిగా ప్రధానమంత్రి చేయాలని కృత నిశ్చయంతో ప్రజలు తహతహలాడుతున్నారని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలని మందిని మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. డీకే అరుణ ఎంపీగా గెలుపొందితే సీఎం రేవంత్ రెడ్డి కుర్చీ కదులుతుందని భయంతో ఉన్నారని అన్నారు. ఓటు కు నోటు కేసులో జైలుకు పోవడం ఖాయమని అన్నారు. ఒక మహిళ అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ ల అభివృద్ధి కోసం మోడీ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తుకు వేసి అరుణమ్మను గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నేతలు తమ ప్రసంగాలలో కేంద్రంలో మళ్లీ బీజేపీ గెలిచే రిజర్వేషన్లను ఎతివేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. దేశంలో హిందువులని రూపుమాపే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. నాడు అంబేద్కర్ రిజర్వేషన్లను వ్యతిరేకించారని నరేంద్ర మోడీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాటలను గుర్తు చేశారు. మతాల పేరిట దేశాన్ని కాంగ్రెస్ విభజించిందనీ మతమార్పిడ్డారు. మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తే మతమార్పిడులు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతలు తమ అవసరాలకు వాడుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఎన్నో కోట్లు మంజూరు చేసిందని ఆ యొక్క డబ్బులను నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం తమ హుండీలో వేసుకుందని, నేడు అదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రజలు ఈసారి తప్పకుండా కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ ప్రాంతంలో కృష్ణ తుంగభద్ర నదులు ఆశీర్వాదం ఉందని అన్నారు. కేంద్రం ఎన్నో నిధులు మంజూరు చేసినను ఈ ప్రాంత ప్రజలు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రా కుమార్ రెడ్డి రాజ గురువు మనల్ని రంగు ఆధారంగా విభజిస్తున్నారని కీలక ఆరోపణలు చేశారు. దక్షిణ భారత్ వాళ్ళు ఆఫ్రికన్లు అని మాట్లాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి నాటి నడి నేటి వరకు హిందువులపై ప్రేమ లేదని మ హిందువుల పండుగ అంటే ఏమాత్రం వారికి నచ్చదని అన్నారు. తాను గుడికి వెళ్లి పూజలు నిర్వహిస్తే దేశ వ్యతిరేకమైన పని చేస్తున్నానని కాంగ్రెస్ వారు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మకు ఓటు వేస్తే మోడీకి ఓటు వేసినట్లు అని అన్నారు. అరుణమును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరారు. అంతకుముందు తెలుగులో అందరికీ నమస్కారాలు తెలిపారు. ప్రతి ఇంటికి మోడీ నమస్కారాలు తెలిపినట్టు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు జిల్లా నల్లమల నుండి ప్రజలు హాజరయ్యారు.

బీజేపీ గెలిస్తే వందేళ్లు వెనక్కి

- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
- అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే వంశీచంద్ రెడ్డి ఓటు వేయాలి



నవతెలంగాణ-మక్తల్

బీజేపీ గెలిస్తే వందేళ్లు వెనక్కి ..తెలంగాణకు పెట్టుబడులు రావని తెలంగాణ సీఎం రెవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో ఎల్లమ్మకుంటలో జనజతర సభలో సీఎం ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు..పాలమూరు రంగారెడ్డి పథకంలో గత ప్రభుత్వం వేల కోట్ల దోపిడీకి ఉపయోగించుకున్నారు. గత ప్రభుత్వాలు పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా తేలేదన్నారు.. బతుకులు కోసం, ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అబివద్ధి చెందాలంటే వంశీచంద్ రెడ్డి ఢిల్లీకి పొంపలన్నారు. అరుణమ్మ గెలిస్తే మళ్ళీ మాఫియా వస్తుందని, ఇసుక దోపిడీ జర్గుతాది బీజేపీ ,బీఆర్ఎస్ రెండు ఒకటే తెలిపారు. బీజేపీ ప్రభుత్వం మళ్లీ వస్తే రిజర్వేషన్ రద్దు చేస్తారన్నారు. మరో వందేళ్లు వెనుకకు పోతామని,పెట్టుబడులు రావు అబివద్ధి జరగదన్నారు. వంశీ చంద్ రెడ్డి పార్లమెంట్ కి వెళ్తే అక్కడ పోరాడి అన్ని పనులు తీసుకొని వస్తారన్నారు. పాలమూరుకు వెన్నుపోటు పొడిచిన వారికి ఓటు వేద్దామా ప్రజా పాలనకు ఓటు వెద్దామని ప్రజలే ఆలోచించాలని తెలిపారు. ఈ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను వంశీచంద్‌రెడ్డికి ఓటు వేసి మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి బలం ఢిల్లీలో చూపించాలన్నారు. తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ఎంపీలను గెలిపించుకోవాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేద్దాం, తెలంగాణ అభివృద్ధిని చేసుకోవాలని తెలిపారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా వంశీ చంద్ రెడ్డి గెలిపించాలన్నారు. కార్య క్రమం లో మాజీ ఎంపి జితేందర్ రెడ్డి ,జలంధర్ రెడ్డి ,బాలకిష్టారెడ్డి పాల్గొన్నారు.

మక్తల్ ప్రాంత కాంగ్రెస్ కార్యకర్తలు నమ్మితే ప్రాణాలు ఇస్తారు



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ ప్రాంత కాంగ్రెస్ కార్యకర్తలు నమ్మితే ప్రాణాలు ఇస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారింటీలు ఇచ్చి పేదవారిని ఆదుకుంటున్న రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు మక్తల్ ఎమ్మెల్యే తెలిపారు. నియోజక వర్గంలోని ముంపు గ్రామాలకు వెంటనే ఆదుకున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 12కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. మన మక్తల్ ప్రాంత కాంగ్రెస్ కార్యకర్తలు నమ్మితే ప్రాణాలు ఇస్తారన్నారు. ఇలాంటి అమాయక ప్రజలను ఆసరా తీసుకొని మోసం చేశారన్నారు. మక్తల్ ప్రజలు రేవంత్ రెడ్డిని నమ్ముకున్నారన్నారు. అన్ని రంగాలలో అభివద్ధి చేయండి, మీరు అందరు వంశీచంద్ రెడ్డి అధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

నవతెలంగాణ-గండీడ్

అనుమానాస్పదంగా యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అష్రాఫ్ వయస్సు30 సం.లు అనుమానాస్పదంగా మృతి చెందాడని తెలిపారు. మృతి గల కారణాలు తెలియాల్సి ఉందని ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

- ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్0రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూప్రేమ్ నగర్ 38వ వార్డులో శుక్రవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజి వెంకన్న మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్, అల్తాఫ్ హుస్సేన్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణోత్సవంలో చైర్మన్

నవతెలంగాణ- బాలానగర్

శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణోత్సవం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ సాధు వెంకట్రెడ్డి దంపతులు పాల్గొన్నారు. బాలానగర్ మండల పరిధిలోని పెద్ద రే వల్లి గుట్టపై లక్ష్మీనారాయణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు .అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం హెూమం పలు కార్యక్రమ సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఈ సంవత్సరం కూడా అదేవిధంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామని సాధు వెంకట్రెడ్డి అన్నారు. ఆయన వెంట పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బీఆర్ఎస్‌ను వీడిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-గండీడ్

గండీడ్ మాజీ బీఆర్ఎస్ సర్పంచ్ చంద్రకళ నరేష్ శుక్రవారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.ఆమెతోపాటు మాజీ ఉపసర్పంచ్ తనయుడు భాస్కర్ రెడ్డి, కొండప్ప, ఆంజనేయులు, మైబు తదితరులు చేరారు.కార్యక్రమంలోఎంపీటీసీ బాలయ్య శ్రీనివాసరెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెన్నయ్య పాల్గొన్నారు.

బీసీ జనగణన చేయని బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదు

- పొలిటికల్ జేసి రాష్ట్ర చైర్మన్ యుగేందర్ గౌడ్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

దేశాన్ని గత పది సంవత్సరాలుగా పాలిస్తున్న బీసీ ప్రధానమంత్రి బీసీ జనగణన చేయని బిజెపికి ఓట్లు అడిగే హక్కు లేదని పొలిటికల్ జెసి రాష్ట్ర చైర్మన్ యుగేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎలక్షన్లు వస్తేనే బీసీలు గుర్తుకు వస్తారా అని ఆయన బిజెపి పార్టీ నాయకులను ప్రశ్నించారు.గత ఐదు సంవత్సరాల క్రితం కేంద్ర మంత్రులు స్వయానా భారత ప్రధానమంత్రి బీసీ జనగణ చేపట్టి వాళ్లకు రావాల్సిన వాటాన్ని ఇస్తానని ప్రకటించిన విషయం వారు గుర్తు చేశారు. ఇన్నేళ్లు గడిచిన ఎందుకు బిసి జనగణ చేపట్టలేదని వారు ప్రశ్నించారు. ఈ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ంలో పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ గద్వాలలో ఒక బీసీ బిడ్డ సరితమ్మను ఓడించలేదా వారు ప్రశ్నించారు. బీసీలు ఎవరు బిజెపికి ఓట్లు వేయొద్దని రాహుల్ గాంధీ స్పష్టంగా హామీ ఇచ్చారని దేశంలో అధికారంలోకి రాగానే బీసీ జనార్దన చేపడుతామని తెలిపారని వారు గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో గోనెల శ్రీనివాసులు పాపన్న రాజు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేయలేక దేవుడి పేరుతో ఓట్లు అడుగుతున్నా మోడీ

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి
- అభివృద్ధి లో మీరు భాగం పంచుకోండి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

దేశాన్ని 10 ఏళ్లుగా ఏలుతున్న బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి విఫలమై దేవుడి పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు అడుగుతున్న మోడీని ఓడించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్ లో గౌడ ఆత్మీయ సమ్మేళనం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన అనంతరం నెహ్రూ మొదలుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దేశాన్ని అన్ని రంగాలలో సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు సేవలు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు.బిజెపి మోడీ పాలన పదేళ్లలో దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదాని, అంబానీ, టాటాలకు అమ్ముకున్నారని ఆరోపించారు.మోడీ ప్రభుత్వం సంక్షేమంలో గాని పరిపాలన రంగంలో గాని విఫలమై కేవలం అయోధ్యలో రామ మందిరం నిర్మించిన అక్షింతలు పంపించిన ఓట్లు వేయమని అడగడం ఎంత విడ్డూరంగా ఉందో చూడండి ప్రజలకు తెలిపారు.మనమందరం హిందువులమే కదా ప్రతిరోజు మన ఊర్లో మన బస్తీలలో రాముడు, కృష్ణుడు, ఎల్లమ్మ మైసమ్మ , పోచమ్మలకు మనం రోజు పూజలు చెయ్యమని ఆయన ప్రశ్నించారు. 70 ఏళ్ల తర్వాత మన జిల్లాకు ముఖ్యమంత్రి ఈ అవకాశాన్ని ప్రజలు దూరం చేసుకోవద్దని ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి పుంతలు తొక్కుతుందని తెలిపారు. మహబూబ్ నగర్ అభివృద్ధి లో మీరు భాగం పంచుకోండని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలమూరు భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలు మీ తీర్పు వల్ల రేవంత్ రెడ్డి గౌరవం తో పాటు మన భావితరాలకు బంగారు బాటలు వేసిన వాళ్ళం అవుతాం అని ఆయన చెప్పారు. ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు నాకు మరో రెండు పార్టీల అభ్యర్థులకు మధ్య జరిగే ఎన్నికలు కావని, ఈ ఎన్నికలు మన పాలమూరు కు అభివృద్ధి ఫలాలను అందించే ఎన్నికలు అని, ఎన్నాళ్ల నిరీక్షణ ఫలమో అని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లాలోని గౌడ సోదరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు డీఎస్సీ - 2008 సెలెక్టెడ్ అభ్యర్థులు సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ రాజాపూర్

పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్నా తరుణంలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపిన డీఎస్సీ - 2008 సెలెక్టెడ్అభ్యర్థులు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా డీఎస్సీ- 2008 ఎన్నికల్లో సంపూర్ణ మద్దతుగా తెలిపి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు క్రియాశీల కార్యకర్తలుగా పని చేయడం జరిగిందని డీఎస్సీ - 2008 సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సభవట్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా అయితే కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేశామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులు గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ- 2008 సెలెక్టెడ్ బాధితులు కృషి చేస్తామని ఇవ్వాళ శుక్రవారం గౌరవ హర్షవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ మెంబర్, వ్యవస్థాపకులు వారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నగేష్,లకపతి నాయక్,సతీష్ అండ్ పాల్గొన్నారు.

అంతు చిక్కని నాడీ

- నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నువ్వా.. నేనా
- మూడవ స్థానంలో బీజేపీ

మనస్ఫూర్తిగా ప్రచారం చేయని ఎమ్మెల్యేలు, మాజీలు

సాధారణ ఎన్నికలకు మిగిలింది నాలుగు రోజులే. అంటే చివరి రెండు రోజులు ప్రచారం చేయరాదు. అంటే ప్రచారం చేసేది ఇక రెండు రోజులు మాత్రమే. ఎన్నికలు అతి సమీపంలోకి వచ్చిన ఇప్పటికీ ఓటరు నాడి చిక్కడం లేదు. ఏ సామాజిక వర్గం ఎటువైపు వెళుతుందో అంతుచిక్కని పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాలలో త్రిముఖ పోటీ నెలకొందని చెబుతున్న ప్రధాన పోటీ కాంగ్రెస్ టీఆర్ఎస్ మధ్యనే ఉందని తెలుస్తోంది. ఎన్నికల ప్రచారం మాత్రం పూర్తిగా పడిపోయింది. గెలిచిన ఎమ్మెల్యేలు ఓడిన వారు సైతం ప్రచారానికి మనస్ఫూర్తిగా రావడం లేదు. మేము బాధ్యులుగా ఉన్నాము కాబట్టి ప్రజలకు చెబుతున్నాం తీర్పు ప్రజల ఇష్టం అని విసిగినట్లు చెబుతున్నారు. అభ్యర్థులు కార్యకర్తలు ఎంత కృషిచేసిన ఓటరు నాడీ చిక్కడం లేదు.



నవతెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో రాజకీయ పార్టీలన్నీ గెలుపు కోసం కృషి చేస్తున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించింది. గద్వాల అలంపూర్ మినహా 12 నియోజకవర్గాల్లో పట్టు నిలుపుకుంది. ఇప్పుడు రెండు పార్లమెంట్ స్థానాలను సైతం కైవసం చేసుకోవాలనే కసితో ఉన్నారు. అయితే గెలుపుకు అనేక ప్రతిబంధకాలు ఉన్నాయి. ముఖ్యంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లురవి ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు బ్యాంకు పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అయితే పార్లమెంట్ అభ్యర్థికి గెలిచిన ఐదు మంది ఎమ్మెల్యేల సహకారం అంతంత మాత్రం గానే ఉంది. మనస్ఫూర్తిగా ఎవరు ప్రచారం చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఉదయం ఒక గంట సేపు వెళ్లి ఒక గ్రామాన్ని చుట్టి మామ అనిపిస్తున్నారు. ఇక పగలంతా క్యాంప్ ఆఫీసులో ఉండి రాజకీయ చర్చలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. మందు రవిపై అనేక ప్రతికూల పరిస్థితులు ఉన్నాయి. స్థానికేతరుడని ఇతను గెలిస్తే జూనియర్ నాయకుల ఆటలు చెల్లవని మాల సామాజిక వర్గానికి చెందిన వాడని ఇలా అనేక విమర్శలు వస్తున్నాయి. విమర్శలకు తగ్గట్టుగా కొంతమంది మాల సామాజిక వర్గానికి చెందినవారు మాదిగ సామాజిక వర్గానికి ఏబిసిడి వర్గీకరణ ఉండకూడదు అనే విమర్శలు చేస్తున్నాయి. ప్రసంగాలలో ఇలా చెబితే మాదిగల ఓట్లు అస్సలు పడవు. ఇక సీనియర్ నాయకుడని ఇతను గెలిస్తే జూనియర్ల ఆటలు చల్లవనే చర్చ జరుగుతుంది. వీటన్నింటిని అధిగమించి ప్రచారంలో దూసుకుపోతే తప్ప గెలుపు అంత సుమాయసం కాదనే చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్ నుండి మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బరిలో నిలిచారు. ఇతను స్థానికుడు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వాడు. అయితే గతంలో టిఆర్ఎస్ నాయకుల అహంకారం ఈయన మెడకు చుట్టుకుంది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంత మంచి వాడైనా టిఆర్ఎస్ పట్ల సానుకూలత లేదు. ముఖ్యంగా మొదట ఆయన బీఎస్పీలు చేరడం ఆ తర్వాత బిఆర్ఎస్లకు రావడం విమర్శలకు దారితీస్తుంది. ఇతనికి కూడా ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేల సహకారం అంతంత మాత్రమే. ఒక మాటలో చెప్పాలంటే వారు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. మనస్ఫూర్తిగా ప్రచారం చేసి గెలిపించాలని కసివార్లు కనిపించడం లేదు. టిఆర్ఎస్ బాస్ ప్రచారంలో ఉండాలని ఆదేశాలు ఇవ్వడంతో ఇక్కడికి వచ్చారు తప్ప వీరికి ఎంపీగా గెలిపించాలన్న తపన లేదనిపిస్తోంది. ఇక బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ పరిస్థితి మరి దయనీయం. ఈయన మూడో స్థానానికి పడిపోయాడు. ఇతనికి మాట్లాడే ధోరణి వ్యవహరించే తీరు సరిగ్గా లేదనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో కొంతమంది యువత తప్ప ఆయనకు ఓటు బ్యాంకు లేదు. ఆయన తండ్రి రాములు ప్రభావం తప్ప బిజెపి గాలి గాని భరత్ ప్రభావం గాని ఇక్కడ పనిచేయడం లేదు. అందుకే బిజెపి నాగర్ కర్నూల్ లో మూడో స్థానానికే పరిమితం అని చెప్పవచ్చు.

మహబూబ్నగర్ పరిస్థితి మరోలో ఉంది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి సైతం టిఆర్ఎస్ అభ్యర్థిగా దూసుకుపోతున్నారు. ఇక్కడ త్రిముఖ పోటీ ఉన్నప్పటికీ కాంగ్రెస్ టీఆర్ఎస్ మధ్యనే పోటీ ఉంది. అయితే ఇక్కడ ఏడు మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలవడంతో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

నోటుకి ఓటు అమ్ముకుంటే శవంతో సమానం

- ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఓటర్లు ఓటు అమ్ముకోవద్దు... డబ్బుకి, మద్యానికి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా.. శవంతో సమానం అని జైహెూ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మేశ్వర్ దున్న అన్నారు. శుక్రవారం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జస్ట్ వోట్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ముంతాజ్ ఇమ్మాం , వివిధ ప్రజా సంఘాలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైహెూ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మేశ్వర్ దున్న ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే - మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని పార్టీలతో సంబంధం లేకుండా - పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు.నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామని, అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారని అన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే- భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని హెచ్చరించారు.ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధన ప్రలోభాన్ని, ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల ఓటర్ల బాధ్యతను చాటి చెపుతూ జైభారత్ ఉద్యమం ఆధ్వర్యంలో జైభారత్ 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్'ను తెలంగాణ వ్యాప్తంగా ఉధృతంగా చేపడుతున్నామని అన్నారు. జస్ట్ ఓట్ కమిటీ కార్యదర్శి ముంతాజ్ ఇమ్మమ్ గారు మాట్లాడుతూ యువత ముఖ్యంగా ఈ ఉద్యమం ముందుకు తీసుకుని వెళ్ళాలి అని నేటి యువత అనుకుంటేనే దేశం మారుతుంది అని తెలిపారు. జై భారత్ చేస్తున్నా ఉద్యమంలో దేశం మొత్తం నిలబడాల్సిన అవసరం ఉంది అని ప్రజా చైతన్యం ప్రజా ఉద్యమం ద్వారానే మార్పు సాధ్యం అన్నారు.జైహెూ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ... ధన ప్రవాహం వెల్లువలా ప్రవహిస్తున్న ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ ద్వారా నిరుపేద వర్గాలు చట్టసభల్లోకి అడుగుపెట్టగలమని కనీసం కలలోనైనా ఊహించే పరిస్థితి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జైహెూ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జస్ట్ వోట్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ముంతాజ్ ఇమ్మామ్, శాంత, సింధు, మరియం సారా, జలలుద్దీన్ , రాజు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీ భరతం పడతాం

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చర్లకోల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- మిడ్జిల్

ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మూసాపూరిత హామీలు ఇవ్వడంతోనే ప్రజలు మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటేశారని మోసపోతే ఘోష పడతామని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ బన్నెం శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మిడ్జిల్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని ప్రతి గ్రామానికి వీటి రోడ్ వేశామని చేసిన అభివృద్ధి కాంగ్రెస్ నాయకులు కనిపిస్తలేదని విమర్శించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించమని హెచ్చరించారు. ప్రజలు నిన్ను ఓట్లేసి గెలిపించినారు నువ్వు ప్రజలకు ఏం చేస్తావో అది చెప్పాలి కానీ గత ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు తెలుసా అని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తామని ప్రజలు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే వేటాడుతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలు ఎప్పుడు మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శశిరేఖ బాలు, ఎంపీపీ సుదర్శన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, నాయకులు బాల్ రెడ్డి, శ్రీనివాసులు గుప్తా, వెంకట్ రెడ్డి, మల్లేష్, ఎల్లయ్య యాదవ్, జగన్ గౌడ్, మంద భీమ్రాజ్, బంగారు, సుకుమార్, శ్రీనివాసులు, వెంకటయ్య, గోపాల్, సురేష్, గ్రామాల చెందిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సిపిఐ బైకు ర్యాలీ

- బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



అమరచింత: మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలో సిపిఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని ప్రారం భించారు. అమరచింత పట్టణం లోని పురవీధుల గుండా ఎన్నికల ప్రచారం లో భాగంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు, మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, నాయకులు సీఎస్. శెట్టి, మల్లేష్, కుతుబ్, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మల్లురవిని బంపర్ మెజార్టీతో గెలిపించాలి

నవ తెలంగాణ - వనపర్తి



నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మల్లు రవి నీ అధిక మెజార్టీతో గెలిపించాలని వనపర్తి మున్సిపాలిటీలో 14వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ బ్రహ్మచారి ఆధ్వర్యంలో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ప్రచారం చేపట్టారు. వార్డులో ప్రతి ఇంటిలో ఉన్న వారందరినీ కలిసి గ్యారంటీ కార్డులను నింపారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీ ల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పూడూరు పవన్ కుమార్, కాటేపాగ హుస్సేన్, నాగరాజు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎగ్జిట్ పోల్ పై నిషేధం

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి



భారత దేశంలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు కొన్నిచోట్ల అసెంబ్లీ బై పోల్ పూర్తి అయ్యే వరకు మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్ ను నిషేధిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారి చేసినట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి నేడోక ప్రకటనలో తెలిపారు.4వ విడతలో తెలంగాణ రాష్ట్రంలో మే, 13 న 17 పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి బైపోల్ నిర్వహించడం జరుగుతుంది. మిగిలిన మరో మూడు విడతల ఎన్నికలు జూన్ 1 సాయంత్రం 6.00 గంటలకు ముగుస్తుందని అందువల్ల జూన్1 సాయంత్రం 6.30 గంటల వరకు అన్ని మీడియా వ్యవస్థలు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్ ను నిషేదించినట్లు తెలిపారు. 48 గంటల నుండి అనగా మే, 11 సాయంత్రం 6 గంటల నుండి ఆర్.పి యాక్ట్ 1951 ప్రకారం ఒపినియన్ పోల్ పై కూడా నిషేధం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తూ.చ.తప్పకుండా పాటించాలని తెలియజేశారు.

వికలాంగుల సంక్షేమాన్ని అభివృద్ధిని విస్మరించాయి

వీపనగండ్ల : వికలాంగుల సంక్షేమాన్ని, అభివృద్ధిని బీఆర్ఎస్ , బిజెపి పార్టీలు 10 సంవత్సరాల పాలనలో పూర్తిగా విస్మరించాయని వనపర్తి జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు సూర్యవంశం భాను కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మద్దతుగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో వికలాంగుల ఇంటి దగ్గరికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా భాను కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వము వికలాంగులకు సంబంధించి ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టకుండా ప్రత్యేకంగా ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసి వికలాంగులకు రావాల్సిన నిధులను నిలిపివేసి దోపిడి చేసిందని అన్నారు వికలాంగులకు సంబంధించిన బ్యాక్లాగ్ పోస్టులో ఉద్యోగాలు ఒక్కటి కూడా భర్తీ చేయలేదన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని అమలుపరచకుండా నేషనల్ ట్రస్ట్ కు చైర్మన్ ను నియమించకుండా వికలాంగ హక్కులను నిర్వీర్యం చేసిందన్నారు . అంత్యోదయ కార్డు వికలాంగులకు ఇచ్చే 35 కిల బియ్యాన్ని ఇవ్వకుండా నిలిపివేసింది న్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి పొందే 50 శాతం రాయితీతో త్రీ వీలర్ వాహనాలు గడిచిన 10 సంవత్సరాలలో ఏ ఒక్క వికలాంగులకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో వికలాంగుల సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలుపరిచిందని, రాబోయే రోజుల్లో వికలాంగులకు 6000 , వితంతులకు, వృద్ధులకు, గీత కార్మికులకు 4000 రూపాయల పెన్షన్ ఇవ్వబోతుందని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని చేతి గుర్తుపై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం ఉపాధ్యక్షులు మహేష్, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బీచుపల్లి ,రాముడు, రమేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

సొంత గూటికి చేరిన పెంటయ్య

మదనాపురం: మండలంలోని కొన్నూర్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు,విశ్రాంత ఉద్యోగి పెంటయ్య శుక్రవారం నాడు తిరిగి సొంత పార్టీ బీఆర్ఎస్ లో చేరారు.దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ అధ్వర్యంలో చేరారు.జెడ్పిటిసి మహానంది కృష్ణయ్య యాదవ్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.సంక్షేమ అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ పార్టిలో చేరినందుకు చాలా బాధపడినట్లు పెంటయ్య తెలిపారు.తిరిగి మళ్ళీ సొంత గూటికి చేసినందుకు సంతోషంగా ఉందన్నారు.ఇదిలా ఉండగా ఆయనకు చెందిన కొందరు అనుచరులే కాకుండా మండలంలోని కాంగ్రెస్ పార్టిలో చేరిన కొందరు బిఆర్ఎస్ నాయకులు మళ్ళీ తిరిగి వచ్చేందుకు సుముఖత చూపుతున్నట్లు ఉన్నారని బిఆర్ఎస్ శ్రేణులు వెల్లడిస్తున్నారు.కార్యక్రమంలో మండల మహిళా నాయకురాలు బాలమనెమ్మ,నాయకులు అచ్యుతరెడ్డి,మహేష్ యాదవ్,గోవర్ధన్ రెడ్డి,మురళి,మొగిలన్న,రవి నాయకులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

బర్తడే పార్టీలో మంత్రి



చిన్నంబావి: మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వగ్రామానికి చెందిన సాక్షి విలేఖరి భాను ప్రకాష్ కూతురు శ్రీ చైతన్య పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు చిన్నంబావి మండల సాక్షి విలేఖరి భాను ప్రకాష్ ఆహ్వానం మేరకు కూతురు శ్రీ చైతన్య జన్మదిన వేడుకలలో పాల్గొని ఆశీ ర్వాదించారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారి కి తినిపించి. నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వాదించారు. ఈ వేడుకలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రామచంద్ర రెడ్డి, %వఞ%. జెడ్పిటిసి యాదవ్, బిచుపల్లి యాదవ్, రంజిత్ కుమార్‌బితేజ రెడ్డి, వడ్డెమన్ బిచ్చన్న, వెంకటేష్, రజిని బాబునరేష్ పాల్గొన్నారు.

మల్లు రవి గెలుపుకు కృషి చేయాలి: జూపల్లి అరుణ్

వీపనగండ్ల: నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కమ్యూనిస్టు కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యట శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్ అన్నారు. మండల పరిధిలోని సంగినేనిపల్లి, కల్వరాల గ్రామాలలో గురువారం రాత్రి డాక్టర్ మల్లు రవి గెలిపించాలని కోరుతూ ప్రచార కార్య క్రమంలో భాగంగా ధూంధాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి అరుణ్‌మాజీ మండల రైతు బంధు అద్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోదాల బీరయ్య యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, నరసింహ,

ఘనంగా బసవ జయంతి వేడుకలు

నవతెలంగాణ- పెబ్బేరు

బసవ జయంతి వేడుకలను పెబ్బేరు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణం సుభాష్ చౌరస్తాలో వీరశైవ లింగాయత్ కుటుంబ సభ్యుల తో కలిసి అధ్యక్షుడు సిద్ధం నాగరాజు ఆధ్వర్యంలో బసవేశ్వరుని పటానికి పూలమాలలు వేసి ఘనంగా బసవ జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.కోరే నరేందర్, . రాజశేఖర్, మహేష్, నాగ మల్లయ్య, శివకుమార్, రామయ్య, పాల్గొన్నారు.

బీజేపీ బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం

- పుస్తకాన్ని ఆవిష్కరణ
- మాట్లాడిన జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

నవతెలంగాణ - మదనాపురం



కేంద్ర బిజెపిలో బందిఖానగా మారిన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను విముక్తి చేద్దామని సీపీఐఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు.మదనాపురం మండలం కేంద్రంలో శుక్రవారం నాడు మదనపురం మండల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా జబ్బార్ వారు మాట్లాడుతూ.. పదేళ్ల మోడీ పాలనలో ధరలు తరస్థాయికి చేరుకున్నాయని, పెద్ద నోట్ల రద్దుతో లక్షలాది మందికి ఉన్న ఉపాధి పోయిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించకపోగా మరింతగా నీరుగార్చిందని ఎద్దేవా చేశారు.44 శాతం వంట గ్యాస్ కొరత,30 శాతంశానిటేషన్ సౌకర్యాలు కొరత 41 శాతం సొంత ఇండ్లు లేనివరు మరెందరో ఉన్నారని గుర్తు చేశారు. దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి పైకి తెచ్చామని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నదని...అదే నిజమైతే 81 కోట్ల మందికి ఉచిత బియ్యం అందజేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందో వారే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో మోడీ ప్రభుత్వం అవినీతి చట్టబద్ధం చేసినా కూడా సుప్రీంకోర్టు మొట్టికాయలతో బిజెపి గుట్టు రట్టు చేసిందన్నారు.రాష్ట్రాల హక్కులను, అధికారాలను మోడీ ప్రభుత్వం అరిస్తుందని వెల్లడించారు.అలాంటి బిజేపిని ఓటుతో ఓడించి ప్రజలను గెలిపిద్దమని పిలుపునిచ్చారు.

స్విస్ బ్యాంకులో ములుగుతున్న అవినీతి సొమ్ము తెచ్చి ఈ దేశంలో ప్రతి ఒకరి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానన్న మోడీ జన్ధన్ ఖాతాలు ఖాళీగానే వెలవెలపోతున్నా కనువిప్పు కలగడం లేదన్నారు.దేశాన్ని అభివృద్ధి చేస్తాడని ప్రజల అధికారమిస్తే ఒక్కొక్క రాజ్యాంగ వ్యవస్థను బలహీనం చేస్తూ,నిరంకుశ వైపు మోడీ రాజ్యం అడుగులు వేస్తుం దన్నారు .జై కిసాన్ జై జవాన్ అంటూనే రైతులను, సైనికులను బిజెపి పొట్టనబెట్టుకుందని విమర్శలు గుప్పించారు. కార్మికుల హక్కులు కాలరాస్తు, పేద, మధ్యతరగతి ప్రజలపై విపరీత బారాలు మోపిందని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు చేశారన్నారు. మహిళలపై లైంగిక దాడి చేసిన వారికి మద్దతుగా నిలిచి అండదండలు కురిపించారన్నారు. ప్రశ్నించే వారిని ప్రజాస్వామ్య హక్కులు కావలన్న వారి మీద దేశద్రోహం ముద్రవేశారని అసహనం వ్యక్త పరిచారు.అందుకే అలాంటి మోడీ బీజేపీకి బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తూ..మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి ఎంపిగా గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి వెంకట్ రాములు, మండల నాయకులు విష్ణు,చెన్నయ్య, చిరంజీవి,మొగిలి,చీర్ల ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి



దేశవ్యాప్తంగా నిత్యవసరాల ధరలను పెంచి ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా పేరుపొందిన బిజెపి ప్రభుత్వాన్ని నేడు జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవికి హస్తం గుర్తుపై ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని, మతోన్మాద ,కార్పొరేట్ అనుకూల, కార్మిక, రైతుల వ్యతిరేక, ప్రజావ్యతిరేక బిజెపిని ఓడించాలని, బిజెపికి మద్దతు ఇచ్చే బి ఆర్.ఎస్.ను ఓడించాలని వనపర్తి పట్టణంలో శుక్రవారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 21వ వార్డు, ఎనిమిదవ వార్డు పీర్లగుట్టలో విస్తృతమైన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ బిజెపి కార్మిక వర్గంపై యుద్ధం చేస్తున్నదని, కనీస వేతనం 26000 ఇవ్వాలని పోరాడుతుంటే రోజుకు 178 రూపాయలు నెలకు 5380 రూపాయలు బిజెపి ప్రభుత్వం నిర్ణయించిందని, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, మోటార్ వెహికల్ యాక్ట్ చట్టం తెచ్చి ప్రమాదాలకు డ్రైవర్స్ ను బాధ్యులను చేస్తూ 10 లక్షల జరిమానా, రెండు ఏళ్ల జైలు శిక్ష విధించాలని నిర్ణయించిందని, అంగన్వాడీ ,ఆశ, మధ్యాహ్నం భోజనం తదితర స్కీం వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించడానికి సిద్ధం కావడం లేదని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని 30 లక్షలు ఖాళీలు కూడా భర్తీ చేయలేదని, ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తానని జమ చేయలేదని, ధరలు, నిరుద్యోగం పెంచిందని,16 లక్షల కోట్లు బ్యాంకులకు మాఫీ ధనవంతులకు చేసిందని, ఎలక్టోరల్ బాండ్స్ బిజెపికి 8262 కోట్లు తీసుకున్నదని ,సిపిఎం పార్టీ ఒక్క రూపాయి ఎలక్టోల బాండ్ తీసుకోలేదని వివరించారు. రాజ్యాంగ సంస్థలను దుర్వి నియోగం చేసి ఈడి ,సిబి ఐ, దాడులు ,ఉపా చట్టం తదితర చట్టాలతో జైలుకు పంపుతున్నారని, బిజెపి ఒక్క పార్టీ దేశంలో ఉండాలని ఒకే జాతి ,ఒకే దేశం, ఒకే మతం, ఒకే భాష, ఒకే తిండి తదితర అంశాలపై బిజెపి భిన్న సంస్కృతులు ఉన్న భారతదేశాన్ని నియం తృత్వంగా బ్రాహ్మణ వాదానికి మలుస్తుందని అన్నారు . బిజెపి మళ్లీ అధికారంలోకొస్తే రిజర్వేషన్లు ఏసీ, ఎస్టీ ,బీసీలకు రిజర్వేషన్లు ఉండవని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి రిజర్వేషన్ లేకుండా చేయాలని కుట్ర పన్నుతుందని ,భారత రాజ్యాంగం రద్దు చేయాలంటే 400 సీట్లు కావాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. కాబట్టి ఇండియా కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు గంధం మదన్ ,జి .బాలరాజు, డి. కురుమయ్య, జి. గట్టన్న ఎం. మన్యం, నారాయణ,ఎల్. బిసన్న, నందిమల్ల రాములు, మద్దిలేటి ,గోర్ల భాస్కర్, జి. మన్యం, రత్నయ్య, బాల పీ రు ,శేషయ్య, డి. గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా ఎన్నికల ప్రచారాలు

పెబ్బేరు : ఎన్నికల ప్రచారం పెబ్బేరు మండలంలో పోటా పోటీగా జరుగుతుంది. ప్రధాన పార్టీల అభ్యర్థుల తరపున ఆయా పార్టీల నాయకులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఉపాధి పనుల దగ్గరికి వెళ్తూ ఓటర్లను తమ అభ్యర్థులను గెలిపించాలని ప్రాధేయపడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి, టిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ తరఫున ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం తో మైకుల మోత మూగబోనుంది. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి తరపున ఎమ్మెల్యే మేగారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రచారం నిర్వహించగా టిఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ తరపున మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రచారం జోరుగా చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మండలంలో ఒకటి రెండు గ్రామాలు మినహాయిస్తే అన్ని గ్రామాలలో మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లభించింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ వస్తుందో వేచి చూడాలి.

మద్యం పట్టివేత.,

ఆత్మకూరు : అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం మద్యం తనిఖీలు భాగంగా ఐదు కాటన్ల మద్యాన్ని పట్టుకున్నట్లు ఆత్మకూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. జూరాల డ్యామ్ రోడ్డు నందు తనిఖీ లు నిర్వహిస్తూ ఉండగా ఒక వ్యక్తి బైక్ పై మద్యం తీసుకెళ్తున్నట్లు మద్యాన్ని తనిఖీకిచేయగా 5 కాటన్ల మద్యం సీసాలు అనగా 39 లీటర్లు స్వాధీనం చేసుకున్నామని, అలాగే ఒక వ్యక్తి,బైక్ ను స్వాధీనం స్వాధీనం చేసుకొని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడే కేంద్ర హోం శాఖ మంత్రి అమితా షా రాకా

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలో11న తేదీన కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నిర్వహించే భహిరంగ సభ మరియు హెలిపాడ్ ఇద్దరూ అడిషనల్ ఎస్పీలు, ముగ్గురు డిఎస్పీలు, ఏడు గురు సీఐలు, 30 మంది ఎస్ఐలు, ఏఎస్సై హెడ్ కానిస్టేబుల్ 60 మంది, పోలీస్ కానిస్టేబుల్ 199, ఉమెన్ పోలీసులు 21 మొత్తం 322 మంది తో ఏర్పాట్లు చేశారు..వనపర్తి ఎస్.పి రక్షిత కె మూర్తి ఐపిఎస్ ఆదేశానుసారం వనపర్తి అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి పరిశీలించారు. హెలిపాడ్, సభాస్థలి ప్రాంగణం, గ్యాలరీల ఏర్పాటులు పరిశీలించడమైనది.బందోస్తు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.... కేంద్ర హోం శాఖ మంత్రి గారి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రివర్యుల పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. అడిషనల్ ఎస్పీ వనపర్తి అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీ వీరారెడ్డి డిఎస్పి శ్రీ వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ నాగభూషణం , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ ముని, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్అప్పలనాయుడు , స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్ ,మల్లేష్ గార్లు వనపర్తి టౌన్ ఎస్సైలు జయన్న ,రామరాజు గారు జిల్లా పోలీస్ సిబ్బంది ఉన్నారు.అదేవిధంగా కొత్తకోట నుండి వచ్చే కార్యకర్తలు భగీరథ చౌరస్తా మీదగా ఇందిరా పార్క్ బాయ్స్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు పార్కింగ్ కలదు గోపాల్పేట రూట్ నుండి వచ్చేవారు బాయ్స్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు పార్కింగ్ కలదు పెబ్బేరు రూట్ నుండి వచ్చే వారు బస్ డిపో పక్కన మరియు గంజి గంజిలో పార్కింగ్ కలదు.

చేయి చేయి కలుపుదాం.. కాంగ్రెస్‌ను గెలిపిద్దాం



వనపర్తి :" చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ ను గెలిపిద్దాం.. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిద్దాం " అంటూ సిపిఎం, కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా పానగల్ మండలం రాయింపల్లి గ్రామంలో ఎంపీ ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సూర్యవంశం రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమాద్రి లు మాట్లాడుతూ పదేళ్ల కాలంలో బిజెపి ప్రజలకు ఇచ్చిన హామీలు మర్చిపోయి మతం పేరుతో మత రాజకీయాలకు తిరలేపిందన్నారు. పదేండ్ల పాలనలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తున్నదన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మత రాజ్యం స్థాపించాలని ప్రయత్నిస్తుందన్నారు. కుల వ్యవస్థను బలోపితం చేయడం ద్వారా కుల వివక్షను కొనసాగించేందుకు పూనుకుంటుందన్నారు. ప్రతి ఎన్నికలలో మతం మరియు ప్రాంతాలు అభివృద్ధి పేరిట తప్పుడు సమాచారంతో అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటా తేల్చకుండా పది సంవత్సరాలుగా కుట్రలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకొని ఎన్నో పరిశ్రమలు, నీటి ప్రాజెక్టులు కట్టి జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో విద్యా, ఉద్యోగ, ఉపాధి కల్పించి కుల మతాలకు తావివ్వకుండా విభిన్న జాతులను మతాలను కాపాడుతూ నాటి నుండి నేటి వరకు ఎవ్వరి మనోభావాలను దెబ్బ తినకుండా పనిచేస్తూ ఉన్నటువంటి పార్టీ కాంగ్రెస్ అని, ఉపాధి పనిని ప్రవేశపెట్టింది కూడా కాంగ్రెస్సే అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆదరించాలని ఉపాధి కూలీల దగ్గర ప్రచారం నిర్వహించారు. ఈవీఎం లో సీరియల్ నెంబర్ 4 మల్లు రవి ఫోటో దగ్గర హస్తం గుర్తు పై ఓటు వేసి, వేయించి కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవాలని ఉపాధి కూలీల దగ్గర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ రాజు. బి రాజు, పి మల్లేష్, మై బూస్, అంజి, లక్ష్మీనారాయణ, అంజిబాబు, బిక్షపతి, మనీ, విశాల్, వంశీ, నాగరాజు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పాలి



మదనాపురం :పార్లమెంటు ఎన్నికలలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మదనాపురంతో పాటు దుప్పల్లి,కొత్తపల్లి,శంకరమ్మ పేట, గోవిందహల్లి గ్రామాలలో శుక్రవారం నాడు మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేపట్టారు.దేశ పరిపాలన అంటూ నెత్తిన గుదిబండ పెట్టిన మోడీ నేడు మతాల పేరుతో,దేవుళ్ళు అంటూ కొత్త రూపం దాల్చారన్నారు.ఆర్థిక వ్యవస్థను కుబేరులకు కట్టబెట్టి ధరలను పెంచి అల్లర్లను సృష్టించిన ప్రధాని ప్రజలకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోయానని పథకాలు అంటూ ఆశలు చూపి కేవలం బడా నాయకుల ఎదుగుదలకి ఆ పార్టీ నేతలు అంకితం కావడంతో మొన్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు.దేశ పరిపాలన సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ రావాలని అందుకు రాహుల్ గాంధీని ప్రధాని చేయడంతోనే సాధ్యమన్నారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ప్రజలకు అత్యంత ఆప్తులుగా ఉంటూ అభివృద్ధి కోసం పరితపించే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.అంతకు ముందు గ్రామాలలో మహిళలు, యువ కులు వివిధ సన్నివేశాలలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి అబ్బురపరిచారు. కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి, ఎంపిపి జన్ను పద్మావతమ్మ, మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, యూత్ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, కురుమూర్తి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు రామచంద్రయ్య,వేమన్న, సత్యశీల రెడ్డి,చెట్ల సాయిలు,ఖాజా మైనద్దిన్, మహదేవన్ గౌడ్ఆ,వుల రాఘవేంద్ర,సిపిఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు,నాయకులు చీర్ల ప్రసాద్,బడికిని విష్ణు, చెన్నయ్య, మొగిలి,ఆయా గ్రామాల ఇంచార్జీలు, నాయ కులు, కార్యకర్తలు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రం అభివృద్దే లక్ష్యంగా పని చేశా

వనపర్తి : జిల్లా కేంద్రం అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేశానని... అయినా తనను నమ్మకుండా 420 హామీలతో నాలుగు కోట్ల మందిని వంచించిన కాంగ్రెస్ను నమ్మారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 27, 28, 30 వార్డులలో నిరంజన్ రెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలో చేసిన తప్పువల్ల అభివృద్ధి ఆగిపోయిందని, సంక్షేమ పథకాలకు కోత పడిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అది గమనించి కేసీఆర్ కు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్, అవుల.రమేష్, ప్రేమ్ నాథ్ రెడ్డి ఉన్నారు.

నిందితులను నేరం నుండి తప్పించడానికి కులాన్ని తప్పుపడుతున్నారు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

నిందితులను నేరం నుండి తప్పించడానికి కులాన్ని తప్పుపడుతున్నారు.కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ వీరపాగ గోవిందు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయం నందు శుక్రవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ వీరపాగ గోవిందు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల 2016 జనవరి 17న బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన దేశవ్యాప్తంగా సంచలనాన్ని రేకెత్తించిందని ఆయన గుర్తుకు చేశారు సెంట్రల్ యూనివర్సిటీలో అంబేద్కర్ భావజాలానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రోహిత్, ఆధిపత్య మనవాద భావజాలానికి ప్రతినిధిగా వ్యవహరిస్తున్న ఏబీవీపీ విద్యార్థి సంఘానికి మధ్య తలెత్తిన ఘర్షణలో అమాయకుడు చనిపోయాడని యూనివర్సిటీ బీసీ అప్పారావు బిజెపి అధికార అనుబంధ సంఘం ఏబీవీపీ వైపు నిలబడి దళిత విద్యార్థులను చదువు నుండి బహిష్కరించారని అత్యున్నతమైనటువంటి విశ్వవిద్యాలయంలో దళిత విద్యార్థులను తమతో సమానంగా చదువుకోవడాన్ని జీర్ణించుకోలేని అగ్రకుల విద్యార్థులు అగ్రకుల ప్రొఫెసర్లు దళిత విద్యార్థులను అడుగడుగున కుల వివక్ష ప్రదర్శించి వారిని అవమానించారని ఆయన అన్నారు రోహిత్ వేముల జీవశాస్త్రాలలో జి ఆర్ ఎఫ్ ఫెలోషిప్ సాధించి పరిశోధన చేస్తూ ఒక శాస్త్రవేత్తగా ఎదుగుతున్న అతని సమర్థతను సహించలేక 2015 డిసెంబర్ 17న ఐదుగురు దళిత విద్యార్థులను సామాజిక బహిష్కరణ చేశారని తథానంతరం జరిగిన పరిణామాలతో జనవరి 17న అతను బలవన్మరణానికి పాల్పడ్డాడని ఆయన గుర్తు చేశారు అతని ఆత్మహత్యకు కారణాలను వెలికి తీసి నిందితులను శిక్షించడానికి బదులు నిందితులను రక్షించడానికి నేరం నుండి వారిని తప్పించడానికి సైబరాబాద్ పోలీస్ అధికారులు నేర విచారణ రిపోర్టర్ తయారుచేసి 2024 మే 3న హైకోర్టుకు సమర్పించారని ఈ కేసులో నేర విచారణ అధికారులు క్రిమినల్ ప్రొసీజర్ కోర్టులో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం కాకుండా బిజెపి ఆదేశాలను పాటిస్తూ వారి మనోభీష్టలను నెరవేర్చడానికి రిపోర్టు తయారు చేశారని ఆ నేర విచారణ నివేదికను పరిశీలిస్తే అది ఒక రాజకీయ నివేదికగా తయారు చేశారని ఆయన అన్నారు దళితులు బలహీనులు కాబట్టి విచారణ అంతా జరిగిందని ఎఫ్ఐఆర్ నెంబర్ 20/2016 లో పేర్కొన్న నిందితులు రోహిత్ వేముల బలవరణానికి కారకులైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బిసి పొదిలే అప్పారావు ఏబీవీపీ నాయకులు నందనం సుశీల్ కుమార్ బిజెపి కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ ఎమ్మెల్సీ రామచంద్రరావు తదితరులు నేరం నుండి తప్పించి వారిని రక్షించడానికి చేస్తున్నారని రోహిత్ వేముల దళితుడు కాదని నకిలీ సర్టిఫికెట్ తెచ్చుకున్నాడని చదవలేక వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడని దీనికి సంబంధించిన అర్వై పేజీల రిపోర్టులో 40 పేజీలు రోహిత్ వేముల నిందితుడు కాదని రోహిత్ మరణానికి పై నిందితులు కారకులు కాదని చెప్పడానికి ప్రయత్నం చేస్తూ నివదికలు తయారు చేశారని ఆయన అన్నారు అతని స్వగ్రామం గుంటూరు జిల్లా అని అతనికి జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మార్వో సర్టిఫికెట్ ఎస్సీ అని 2016 ఆగస్టు 15న నివేదికలు ఇచ్చారని రోహిత్ చనిపోవడానికి కారకులెవరో పౌర సమాజానికి తెలుసునని కాబట్టి నిజాన్ని గుర్తించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వీరపాగ సైదమ్మ ఎస్సీ ఎస్టీ విజిల్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు బండారి శ్రీనివాసులు చందన తదితరులు పాల్గొన్నారు



ఓటు ద్వారానే సమస్యలకు పరిష్కారం : ఆర్డీఓ

నవతెలంగాణ-బల్మూరు

ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆర్డీఓ మాధవి సూచించారు. శుక్రవారం మండల కేంద్రం బల్మూరు, మండల పరిధిలోని మైలారం గ్రామ ప్రజలతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకుని తమకు న్యాయం చేయని నాయకులకు ఓటు వేయకుండా నిరసన తెలిపి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటింగ్‌లో పాల్గొనకుండా ఓట్లను బహిష్కరిస్తామంటూ చెప్పడం సరైన పద్ధతి కాదని మీ నిరసనలను ఓటు ద్వారా తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మండల కేంద్రం బల్మూరు రైతులు రిజర్వాయర్ నిర్మాణం జరపరాధంటూ అందుకు నిరసనగా ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటనలు చేయడం పట్ల స్పందించి ఇక్కడికి వచ్చామన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి సంబంధితపై అధికారులకు నివేదికలు పంపిస్తామ రైతులకు హామీ ఇచ్చారు. ఓటు విలువ తెలుసుకొని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

భూములు కోల్పోయే వారిని ఆదుకుంటాం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నవతెలంగాణ-బల్మూరు

బల్మూరు సమీపాన నిర్మించనున్న రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వాయర్ నిర్మాణం పట్ల కొందరు రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఇది సమంజసమైన విషయం కాదని రైతులను గందరగోళ పరిచేందుకే కొందరు ఈ విధంగా చేస్తున్నారని విమర్శించారు. గతంలో చేసిన డిజైన్ ప్రకారం మండల కేంద్రం బల్మూరుకు 70 మీటర్ల దూరంలోనే డిజైన్ చేశారని, ప్రస్తుతం 270 మీటర్లకు పొడిగించి రీ-డిజైన్ చేశామన్నారు. అదేవిధంగా అనంతవరం గ్రామానికి కూడా 30 మీటర్ల దూరంలో గతంలో ఉంటే ప్రస్తుతం 350 మీటర్ల దూరం జరపడం జరిగిందని, దీనితో గ్రామానికి ఎలాంటి హాని ఉండదన్నారు. ఏదుల రిజర్వాయర్ నుండి కాకుండా నార్లాపూర్ ఎత్తిపోతల నుండి శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా సపరేటుగా ఈ లిఫ్టును రిజర్వాయర్ నింపేందుకు ఉపయోగిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ ఏజెన్సీ ద్వారా ఈ పనులను చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ పరంగా ప్రభుత్వ భూమి ఉంటే అక్కడ ఏర్పాటు చేయడం లేదా కాంట్రాక్టు బేసిక్ ఉద్యోగాలు కల్పించడం ఇంటికి ఉద్యోగం ఇప్పిస్తాన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రిజర్వాయర్ నిర్మాణం జరగడం ఆపడమనేది ఎవరి నుండి కాదని, గతంలోనే ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అప్పుడు రిజర్వాయర్ నీటి సౌకర్యం కావాలన్న వారే ఇప్పుడు రిజర్వాయర్ నిర్మాణం నీళ్ల సౌకర్యం వద్దనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఏది ఏమైనా రిజర్వాయర్ నిర్మాణం చట్ట పరిధిలో జరుగుతుందని చట్టం తన పని తన చేసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు రాజేందర్, ఖదీర్, చంద్రమౌళి, ఫాజిల్, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

మంగనూరు గ్రామంలో దారుణం

నవతెలంగాణ-బిజినేపల్లి

నాగర్‌కర్నూలు జిల్లా బిజినాపల్లి మండలం ముంగనూరు గ్రామంలో గురువారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. అక్రమ సంబంధంతో రెండు నిండు ప్రాణాలు బలైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంఘనమోని వెంకటయ్య తన రెండో భార్య అయిన తారకమ్మ అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో అక్రమ సంబంధంఉందని గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు విన్నవించిన తీరు మార్చుకోలేకపోవడంతో భర్త వెంకటయ్య (45) కోపోద్రిక్తుడైన గురువారం రాత్రి 2గంటల సమయంలో తారకమ్మ(34) నిద్రిస్తుండడం చూసి ఆమె తలను బండ కేసి కొట్టడంతో తల పగిలి మృతి చెందింది. అది గమనించిన భర్త ఆందోళనకు గురై వెంకటయ్య తాను ఇంట్లో ఉన్న ఒక తాడును తీసుకొని గ్రామ చెరువు కట్ట శివారులోని ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి మరో భార్యతో పాటు ఐదు మంది సంతానం ఉన్నారు ఇలా ఉండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆ ప్రదేశాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుని తమ్ముడు రామాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నాగ శేఖర రెడ్డి తెలిపారు.

విజయవంతమైన రక్తదాన శిబిరం

నవతెలంగాణ - తెలకపల్లి

మండలంలోని బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆలేరులో రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో గ్రామ యువత, వైద్య సిబ్బంది సహకారంతో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛంధ రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ యూత్ కన్వీనర్ కుమార్ తెలిపారు. అనంతరం గ్రామంలోని వృద్దులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు అందించి ఉచిత మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి/ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.కె.సుధాకర్ లాల్, జిల్లా కార్యదర్శి సి.రమేష్ రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వరయ్య, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కృష్ణా రావు, ఏఎన్‌ఎం నిరంజనమ్మ, గ్రామ యువత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఎస్.ప్రవీణ్ కాదు.. ప్యాకేజీల ప్రవీణ్

- లోక్ సభ ఎన్నికల్లో ఓడించండి
- సిర్పూర్ విద్యార్థి జేఏసీ నాయకులు దుర్గం వినోద్

నవతెలంగాణ- అచ్చంపేట

భారత రాష్ట్ర సమితి నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కాదు.. ప్యాకేజీల ప్రవీణ్ కుమార్ అని, లోక్ సభ ఎన్నికలలో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను ఓడించాలని సిర్పూర్ నియోజకవర్గం విద్యార్థి జేఏసీ నాయకులు దుర్గం వినోద్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అచ్చంపేట ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. బహుజన వాదంతో అధికారం దక్కించుకోవాలని ప్రయత్నంలో బీఎస్పీలో చేరారు. సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి సాధ్యంకాలను అమలు చేసి ప్రజలను మోసం చేశారు. అబద్ధాల మాటలతో భోజన వాదంతో దళిత ప్రజలతో మమేకమై సాధ్యం కానీ మాటలతో ప్రజలను నమ్మించారు. బహుజన వాదాన్ని దొర గడిలో బంధి చేశారని ఆరోపించారు. సిర్పూర్ నియోజకవర్గం ప్రజలను ఏ విధంగా మోసం చేశాడో.. అదేవిధంగా ఈరోజు నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ప్రజలను మోసం చేయడానికి వచ్చారని వారు ఆరోపించారు. భవిష్యత్తు కాలంలో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను బహుజన ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో చెన్నకేశవులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్, సందీప్, తదితరులు ఉన్నారు.

'ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి'

కందనూలు : దేశవ్యాప్తంగా రైతుల హక్కుల పరిరక్షణకై ఇండియా కూటమిని గెలిపించాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాసులు, కృష్ణాజి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఎస్‌కేఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు ఏమీ చేయలేదన్నారు. చివరికి రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలో రైతులు పండించే పంటలకు మద్దతు ధరలు చట్టం లేకపోవడంతోటి ఏటా నాలుగు లక్షల కోట్ల రూపాయలు నష్టపోతున్నారన్నారు. మద్దతు ధరల చట్టం పార్లమెంటులో పెట్టాలని సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యులు కేకే.రాజేష్ ప్రైవేట్ బిల్లు పెట్టిన బీజేపీ పాలకులు దానిని తోసుపుచ్చారని వారు విమర్శించారు. దేశంలో రైతు ఆత్మహత్యల నివారణకు స్వామినాథన్ నాయకత్వంలో దేశ మొత్తం పర్యటించి స్వామినాథన్ కమిటీ రిపోర్టును అందజేశారన్నారు. అందులో రైతులు పండించిన పంటలకు 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయిస్తే ఏ రైతు చనిపోవడం కమిటీ సూచిస్తే కమిటీ సూచనలను తుంగలో తొక్కి స్వామినాథన్ మరణించిన తర్వాత భారతరత్న ఇవ్వడం ఏంటని ఆయన ఎదేవ చేశారు. నిజంగా స్వామినాథన్ పైన గౌరవం ఉంటే ఆయన సూచించిన కమిటీ రిపోర్టు లను పార్లమెంటులో పెట్టి చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో సి.బాల్‌రెడ్డి, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు బాలమురళి, బాలరాజు, నాగరాజ్ గౌడ్, సత్యం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, అశోక్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం.శివశంకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

- జిల్లా స్వీప్ నోడల్ అధికారి, డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేష్

కందనూలు : దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది ఓటు మాత్రమేనని, ప్రతి ఓటరు విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారి చిన్న ఓబులేష్ అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ల శాతాన్ని పెంచేందుకు ఎన్నికల స్వీప్, డీఆర్‌డీఏ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని బస్టాండ్‌లో ఓటర్ అవగాహన కల్పించారు. తెలంగాణ సంస్కృతిక శాఖ కళాకారులు ఓటర్ చైతన్య పాటల ద్వారా చైతన్యపరిచి, ఓటర్ల శాతాన్ని పెంచుతారంటూ ప్రతిజ్ఞ చేశారు. నాగర్‌కర్నూలు జిల్లాలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచే దిశగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కల్పించామన్నారు. జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా కళాశాలల్లో చదువుతున్న యువ ఓటర్లను చైతన్యపరిచి, 18 ఏండ్లు నిండిన యువ ఓటర్లుగా ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించడంతోపాటు, ఓటు హక్కు వినియోగంపై జిల్లా ఓటర్లలో చైతన్యం కల్పించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఎంతో కీలకమైందని ప్రతి ఒక్కరూ ఈనెల 13వ తేదీ సోమవారం జరగనున్న పోలింగ్‌లో తప్పనిసరిగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సాంస్కృతిక శాఖ, కళాకారులు పాల్గొన్నారు.

సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు

ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ లోక్ సభ ఎన్నికల పోలింగ్ చర్యలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, వికాస్ రాజ్ శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, అదనపు కలెక్టర్, కుమార్ దీపక్, సీతరామారావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, పోలింగ్ బృందాలకు పోలింగ్ సామాగ్రి అందజేసి వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు మే 12, 2024 సాయంత్రం నాటికి చేరుకోవాలన్నారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలన్నారు. ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదిక సమర్పించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ



ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్, సీసీ కేమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలన్నారు. సైలెన్స్ పిరియడ్‌లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధమని, ఎటువంటి ఎన్నికల ప్రచారం సైలెన్స్ పీరియడ్‌లో నిర్వహించడానికి వీలు లేదన్నారు. రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు పోలైన ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎం యంత్రాల భద్రపర్చి సీజ్ చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్థవంతంగా సమర్పించాలని, రిపోర్టింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దన్నారు. పోలింగ్ దగ్గరవుతున్న నేపథ్యంలో 1950 టోల్ ఫ్రీ నెంబర్, సివిజల్ యాప్ ద్వారా అధికంగా ఫిర్యాదు లు వచ్చే అవకాశం ఉందని, వీటిని సమర్థవంతంగా సకాలంలో పరిష్కరించేం దుకు అవసరమైన మేర బృందాలు సన్నద్ధం చేయాలన్నారు. పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ నెల 13న వేతనంతో కూడిన సెలవు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

పోలింగ్ రోజు మే13 న సోమవారం అన్ని ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు

మతోన్మాద బీజేపీని ఓడించండి..



నవతెలంగాణ-కందనూలు

భారతదేశంలో కులం, మతం పేరుతో ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వివిధ మసీదుల దగ్గర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య లౌకికదేశంలో మతం పేరుతో మతోన్మాదం సృష్టించాలని 400 సీట్లు అధికారమిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ఈ దేశంలో లౌకిక అనే పదం వినిపించకుండా చేస్తామని మోడీ, అమిత్ షా చెప్పడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అందులో భాగంగా దేశంలో అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లు పూర్తిగా తొలగిస్తామని బీజేపీ నాయకులు పదేపదే చెప్పడం ముస్లింల ఆత్మగౌరవాన్ని, వారి హక్కును, వారి జీవితాన్ని దెబ్బ తీయటమేనన్నారు. మరొకవైపు దేశ కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు మొండి బకాయిల పేరుతో మాఫీ చేయడం ఈ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఊడిగం చేసే ప్రభుత్వమా లేకపోతే సామాన్య ప్రజలకు మేలు చేసే ప్రభుత్వమా అని ఆయన ప్రశ్నించారు. సామాన్యులు వాడే నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెంచి వాటిని నియంత్రణ చేయకుండా పెట్టుబడుదారులకే స్వేచ్ఛనిచ్చి వారికే సంపూర్ణ అధికారాలు ఇచ్చారన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి దేశంలో నిరుద్యోగం, పంటలకు కనీసం మద్దతు ధర, యువకులకు ఉపాధి అవకాశాలు ఏమాత్రం కల్పించకుండా రామ మందిరం నిర్మాణం పేరుతో ప్రజలను తప్పుతో పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా దేశంలో రాజ్యాంగం మునగడ సాధించాలంటే ముస్లింల రిజర్వేషన్లు నిలబడాలంటే అందరికీ ఉపాధి అవకాశాలు రావాలంటే ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీత, జిల్లా నాయకులు శ్రీనివాసులు, అశోక్, పొదీల రామయ్య, బాల్ రెడ్డి, సత్యనారాయణ, మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ నిజాం, ఖాదర్, బాబా, ఇంతియాజ్, సలీం పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని చంద్రకల్, మారేడుమాన్ దిన్నే, నక్కలపల్లి, మరికల్, ముష్టిపల్లి, దేవునితిరుమలాపూర్, సాతాపూర్, పెదకారుపాముల, చంద్రబండ తండా, కల్వకోల్, చంద్రకల్ గ్రామాలలో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మేకల చంద్రయ్య, ఉప సర్పంచ్ శ్రీధర్ రావు, చంద్ర బండ తండా మాజీ సర్పంచ్ రామ్‌లాల్ నాయక్, అరవిందు, బాలు నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి, జొన్నల బౌడ, మాజీ సర్పంచ్ డాక్టర్ కురుమూర్తి, మాజీ ఎంపీటీసీలు మధ్యాహ్నం ధర్మేందర్, యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు దాసరి ఉదయకుమార్, బొల్లె చిన్నయ్య, పెద్దకారపముల మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, సింగిల్ విండో ఉపాధ్యక్షులు మెరుగు రాజు, పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, సాతాపూర్ యువ నాయకులు శివ రాజేశ్వర రావు, ముష్టిపల్లి మాజీ సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, ఎంపీటీసీ కాజా, కల్వకోల్ సీపీఐ నాయకులు కోళ్ల యేసయ్య, చంద్రకల్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, కాశన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరుతూ మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి ఆధ్వర్యంలో మండలం దేవదారి కుంట గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టమీద తండా గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాత్లావత్ కృష్ణ, వైస్ ఎంపీపీ



వెంకటేష్, సీనియర్ నాయకులు రతన్ సింగ్, రాందాస్, చంద్రు, మడ్డి తిరుపతయ్య, సిహెచ్.శ్రీను, వెంకటయ్య, లక్ష్మన్, శక్రు, రేద్య, గోవిందు, రామచంద్రయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, గోవింద్ సింగ్, రమేష్, శ్రీను, మత్రు, మధు, రవిందర్, అఖిల్, కిషన్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో నురాని మసీద్ దగ్గర. కూచికుల్లా దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కూచికూల రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకే నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపు కొరకు ప్రచారం చేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేటి.తిరుపతయ్య, మైనార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి. నసీర్, మండల మైనార్టీ ప్రెసిడెంట్ ఎండి.అజీజ్, సీనియర్ నాయకులు పండ్ల పాష, మండల జనరల్ సెక్రెటరీ కీజార్, సీనియర్ కాంగ్రెస్ పోలేపల్లి మహేందర్, అజ్జు అఫ్జల్, నాయకులు కతే ఈశ్వర్, ఎండి.కరీం పాష, లవకుశ కుమార్, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింట ప్రచారం చేస్తూ ప్రభుత్వం అవలంబిస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరకొండ రామచందర్, గ్రామ అధ్యక్షులు లేట్ల బాలస్వామి, కార్యదర్శి అతినారపు సంజీవ, కే.శ్రావణ్, గూడ కాశన్న, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం బోయలపల్లి, తాళ్ల నరసింహాపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం ప్రారంభించింది. ఈ సందర్భంగా వంగ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందనిన్నారు. పార్లమెంట్ ఎన్నికల దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందని, తప్పకుండా విజయం సాధిస్తుందని తెలిపారు. హస్తం గుర్తుకు ఓటు వేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా మల్లు రవిని గెలిపించి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

టెట్ పై కమిషనర్ నిర్లక్ష్యం ఆక్షేపణీయం!!

- ఎన్‌సీటీఈ వివరణను వెల్లడించని కమిషనర్‌పై చర్య తీసుకోవాలి : టీఎస్ యూటీఎఫ్

నవ తెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల విద్యాశాఖ కమీషనర్ నిర్లక్ష్య వైఖరి ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళనకు మానసిక వత్తిడికి కారణమైందని, విద్యాశాఖ కమీషనర్‌పై తగు చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదోన్నతులు పొందడానికి టెట్ అర్హత సాధించాలనే హైకోర్టు తీర్పు వలన నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియను పునరుద్ధరించడానికి ఏ క్యాడర్ పదోన్నతులకు టెట్ అవసరమో ఎన్సీటిఈ నుండి వివరణ తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు అభ్యర్థించిన మీదట ఫిబ్రవరి 14 న విద్యాశాఖ కమీషనర్ ఎన్సీటిఈ కి వివరణ కోరుతూ లేఖ వ్రాశారు. అది కూడా సమగ్రంగా వ్రాయలేదు. సందేహాలున్న అన్ని అంశాలనూ అందులో పేర్కొనలేదు. మార్చిలో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన సందర్భంగా ఇన్ సర్వీసు టీచర్లు టెట్ కు దరఖాస్తు చేయాలా లేదా? చేస్తే ఏ ఏ కేటగిరీ టీచర్లు చేయాలి అనే మీమాంసతో ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. టెట్ కు దరఖాస్తు గడువు ఏప్రిల్ 10 వ తేదీ కావడంతో ఈ లోగా వివరణ ఉత్తర్వులు రాకపోవటం చేత టెట్ గడువు పొడిగించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరిన మీదట గడువును ఏప్రిల్ 20 వరకు పొడిగించారు. వివరణ రాలేదని పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు టెట్ కు దరఖాస్తు చేశారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు ఎన్‌సీటీఈ నిబంధనలు పాటించాలని గత సెప్టెంబర్ 29న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా అన్ని క్యాడర్ల పదోన్నతులు నిలిపివేశారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి టెట్ అవసరం లేదని, పాఠశాల స్థాయి మారిన సందర్భంలో మాత్రమే పదోన్నతులకు టెట్ అవసరమని ఏప్రిల్ 8న ఎన్‌సీటీఈ స్పష్టం చేసింది. అదేరోజు ఎన్‌సీటీఈ అండర్ సెక్రటరీ రవీంద్ర సింగ్ కమీషనర్ శ్రీదేవసేన పేరిట **F No. NCTE/23/2024-Academic section-HQ/124856** 8.04.2024న లేఖను మెయిల్ ద్వారా పంపారని ఎన్‌సీటీఈ సభ్య కార్యదర్శి స్పష్టం చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కొర్ర శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతుల సంక్షోభానికి కారణమైన తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ వెంటనే తొలగించాలని టీఎస్ యూటీఎఫ్ తిమ్మాజీపేట మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం మండల అధ్యక్షుడు ఎండీ.నసీర్, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 8న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసికాందోళనకు గురిచేయటంతో పాటు అందరినీ టెట్‌కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయులు వృధా చేయించారని పాఠశాల విద్యా కమీషనర్ పై తగు చర్యలు చేపట్టి ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే జూన్ రెండవ వారంలో పదోన్నతులు బదిలీల ప్రక్రియ పునరుద్ధరించి పాఠశాల విద్యలో నెలకొన్న తీవ్ర సంక్షోభాన్ని నివారించాలని వారు డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం రాత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తగిలి వెంకటస్వామి, బాల మల్లయ్య, ఉప సర్పంచ్ మషన్న యువ నాయకులు రమేష్‌లకు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలిపించడానికి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభివృద్ధి కోసం ఆనాటి నుండి అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపిస్తే అన్నివేళలా అండగా నిలబడుతుందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాప నిఖిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గువ్వ అంజనేయులు, రాఘవ మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో మాధారంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్, అంజి, హర్ష తదితరులు ఉన్నారు.

కల్వకోల్‌లో వడదెబ్బకు వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామానికి చెందిన కద్దాల బాలకృష్ణయ్య (45) అనే వ్యక్తి కేఎల్ఐ కెనాల్ కాల్వ పనికి వెళ్లి వడదెబ్బకు గురై మృతి చెందాడని సీపీఐ జిల్లా వ్యవసాయ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కోళ్ల యేసయ్య తెలిపారు. వడదెబ్బకు మృతి చదిన బాలకృష్ణయ్య కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

35 పోలీస్ కేసుల 'ముదురు దొంగ' పట్టుబడ్డాడు

నాగర్‌కర్నూల్ రూరల్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 35చోట్ల దొంగతనాలు చేస్తూ తప్పించుక తిరుగుతున్న ముదురు దొంగను పోలీసులు పక్కా సమాచారంతో గురువారం తిమ్మాజీపేటలో పట్టుకున్నారు వివరాల్లోకి వెళితే, బొంతల మూర్తి అలియాస్ రైనా అను వ్యక్తి పదేళ్ల క్రితం షాద్‌నగర్ వాటర్ ప్లాంట్‌లో పని చేస్తుం డేవాడు. ఈ క్రమంలో దొంగతనాలకు అలవాటుపడ్డ కృష్ణ అనే వ్యక్తితో పరిచ యం ఏర్పడి, ఇద్దరు కలిసి 2013 నుండి ఆరు (6) దొంగతనం కేసుల్లో పట్టుబడి జైలుకు వెళ్లి, 2014లో బయటికి వచ్చాడు. మళ్లీ ఇతర వ్యక్తులతో కలిసి పగటి పూట తాళం వేసిన ఇండ్లలోకి చొరబడి దొంగతనాలకు అలవాటు పడ్డారు. ఈ రకంగా షాద్‌నగర్, నాగర్‌కర్నూల్, బిజినపల్లి, వనపర్తి, అమరచింత, కొత్తకోట, మహబూబ్‌నగర్, పెబ్బేర్, నారాయణపేటలలో దాదాపు 29 దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లి, 2024 ఫిబ్రవరి 10న బయటికి వచ్చాడు. అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో తాలీబ్‌తో కలిసి మినిగెరవి సహాయంతో మరో ఆరు చోట్ల (తిమ్మాజీపేట, బిజినపల్లి, నారాయణపేట, షాద్‌నగర్, తాడూరు) దొంగతనాల కు తెగబడ్డారు. క్లూస్ టీం సహాయంతో ఎట్టకేలకు పట్టుకొని 84 గ్రాముల బంగారు నగలు, 80 తులాల వెండి ఆభరణాలు, ఒక లక్ష యాభై వేల నగదు, టీఎస్ 07 హెచ్ జెడ్ 9833 నంబర్ గల పల్సర్ బైకును పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఈ కేసు



దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన తిమ్మాజీపేట, తాడూరు ఎస్ఐలను అభినందించి, ఇంకా కేసులో కృషి చేసిన ఇతర పోలీసులకు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ రివార్డ్స్ అందజేశారు.

ఉపాధి హామీ పనులపై పర్యవేక్షణ కరువు

- కార్యాలయానికి పరిమితమైన టెక్నికల్ అసిస్టెంట్లు

నవతెలంగాణ- అచ్చంపేట

గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పనులను అచ్చంపేట మండలంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ గ్రామాలలో ఉపాధి కూలీలు చేసిన పనులను అంచనా వేయవలసిన టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, కార్యాలయానికే పరిమితం అయ్యారని తెలుస్తుంది. అచ్చంపేట మండలంలో 11 మంది టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు. ఇందులోనే ఒకరు ఇన్చార్జి ఈసీగా, మరొకరు ఇంచార్జ్ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్నారు. మిగతా టెక్నికల్ అసిస్టెంట్లు ఒక్కొక్కరు నాలుగు 4, 5 గ్రామపంచాయతీలు బాధ్యతలు చూస్తున్నారు. 38 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మండల కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరం వరకు గ్రామాలు విస్తరించి ఉన్నాయి. సిద్ధాపూర్ గ్రామంలో జంగల్ కటింగ్, భూమి చదును ఫీడర్ ఛానల్ పనులు జరుగుతున్నాయి. సింగారం, అయినోల్ గ్రామాలలో భూమి చదును, గులకరాలు వేరడం వాలు కట్టలు ఇలాంటి పనులు చేస్తున్నారు.ప్రతిరోజు టెక్నికల్ అసిస్టెంట్లు తనకు కేటాయించిన గ్రామానికి వెళ్లి పనులను పరిశీలిస్తున్నట్టు ఫోటో తీసుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రూపులో అప్లోడ్ చేయవలసి ఉంటుంది. కానీ గత నెల రోజులుగా ఒక్క టెక్నికల్ అసిస్టెంట్ కూడా ఫోటోలో అప్లోడ్ చేయడం లేదని తెలుస్తుంది. కొందరు టెక్నికల్ అసిస్టెంట్లు స్థానికంగా చాలా ఏళ్లగా ఉంటున్నారు. రాజకీయంగా పలకబడి ఉండ డంతో అధికారులు కూడా గట్టిగా పని చెప్పడానికి భయపడుతున్నారని తెలుస్తుంది. ఏపీడి పర్యవేక్షణ కూడా అంతంత మాత్రమే



ఉందని చర్చ జరుగుతుంది. ఈ విషయంపై మండల అభివృద్ధి అధికారి బాలచందర్ సృజన్ను నవ తెలంగాణ వివరణ కోరగా టెక్నికల్ అసిస్టెంట్లు కచ్చితంగా ఫీల్డ్ విజిట్ చేయాలని చెపుతున్నాను. ఫీల్డ్ మీదకు వెళ్లని వారిని గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తాననీ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించండి

- మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్



ఊట్కూర్ : మహబూబ్ నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెద్దపీర్ల గడ్డ, శివాజీనగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పది సంవత్సరాల్లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ , తాజా మాజీ ఉపసర్పంచ్ ఇ బాద్ తూ ల్ రహిమాన్ , నాయకులు, మునప్ప, ఆనంద్ , కాలిక్ , శివ రెడ్డి , అశోక్ , రవి , రహీం, ఆ సిఫ్ , నరేష్ , సుధాకర్ ఉదయ గౌడ్ , జాకీర్,కన్నా, పాషా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ, మండలంలోని వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ ఈవీఎం తో కారు గుర్తుకు ఓటు వేసి మన్నే శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. ఒకటో వార్డు ఖనాపురం గ్రామం నందు వార్డు కౌన్సిలర్ చెన్నయ్య, బీఆర్ఎస్ మండల అధ్య క్షులు రవికుమార్ యాదవ్ ప్రచారం కొనసా గించారు. పదవ వార్డు నందు కౌన్సిలర్ తబ్సుమ్ మోషీ న్ ,ఏడో వార్డు నందు రవికుమార్ యాదవ్, మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, నాయకులు మైనార్టీ అధ్యక్షులు సాదిక్, అనిల్ కుమార్, శంకర్, శివ, మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర్ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు, మొట్లంపల్లి, గుంటీపల్లి ,జూరాల, గ్రామాలలో ప్రచారం కొనసాగించారు. ఇట్టి కార్యక్రమాలలో టీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ : కలెక్టర్

నారాయణపేటటౌన్ : మే13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్నందుకు ఎన్నికల కమిషన్ ఆర్.పి యాక్ట్ 1951 అనుసరించి పోలింగ్ వ్యవధిని సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు పొడిగిస్తూ మేమో నెంబర్ 11301 తేది 1-5-2024 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. నారాయణపేట జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఓటరు తనకు ఇచ్చిన ఓటరు స్లిప్పుతో పాటు ఎన్నికల కమిషన్ ద్వారా గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పకుండా తీసుకువెళ్లాలని సూచించారు. ఓటరు స్లీప్ తో పాటు ఎపిక్ కార్డు లేదా ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ప్రభుత్వ గుర్తింపు కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు లేదా పోస్టాఫీసు పాస్ బుక్, హెల్త్ ఇన్స్యూరెన్స్ స్మార్ట్ కార్డు, ఆర్.జీ.ఐ ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డు, పాస్పోర్ట్, ఫోటో కలిగిన పెన్షన్ ఖాతా బుక్కు, సర్వీస్ గుర్తింపు కార్డు యు. ఐ.డి వంటి ఏదో ఒక కార్డును వెంట తీసుకురావాలని కోరారు.

పోలింగ్‌కు 48 గంటలముందు..

బల్క్ ఎస్.ఎం.ఎస్‌లు నిషేధం

ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి అమలులో ఉంటుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో భాగంగా 11-05-2024 సాయంత్రం 6.00 గంటల నుంచి 13-05-2024 సాయంత్రం 6.00 గంటల వరకు ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ లపై ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్‌కు ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్‌లో ఎవరూ కూడా రాజకీయపరమైన ఎస్ఎంఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదనిసూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్ లను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఎవరైనా అభ్యంతరమైన ఎస్ఎంఎస్ లు, రాజకీయపరమైన బల్క్ ఎస్.ఎం.ఎస్‌లు పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్ష స్మృతి (ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు/ ఆదేశాల మేరకు.. బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎస్ఎంఎస్‌లను పంపడానికి అయ్యే ఖర్చులను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

బీజేపీ ఎన్డీఏ కూటమిని ఓడించండి

- సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా



ఊట్కూర్ : హామీలు నెరవేర్చని బీజేపీ ఎన్డీఏ కూటమిని ఓడించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి సలీం , డివిజన్ నాయకులు వెంకట్ రెడ్డి, చెన్నప్ప అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కరపత్రాలతో విస్తృతంగా ప్రచారం చేశారు. హామీలు నెరవేర్చని బీజేపీ ఎన్డీఏ కూటమి నీ నరేంద్ర మోడీని ఓడించాలన్నారు. ఉట్కూర్ మెయిన్ రోడ్డు ,వెంకంపేట, భరత్ నగర్, సర్దార్ నగర్, బస్టాండ్ సెంటర్ లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ డివిజన్ కార్యదర్శి సలీమ్, డివిజన్ నాయకులు, వెంకట్ రెడ్డి , చెన్నప్ప బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ గత పది ఏళ్లగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు యువతకు విద్యార్థులకు అనేక వాగ్దానాలు ఇచ్చిందని, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని , ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి కనీస ఉపాధిని కల్పించలేదని ఆరోపించారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేటర్లకు పెట్టుబడిదారులకువాళ్లకు అప్పజెప్పింది రైతులకు గిట్టుబాటు ధరలకై ఎం ఎస్ పి చట్టం చేస్తామని చెప్పి రైతులకు హామీ ఇచ్చిన స్వామినాథం సిఫార్సులను అమలు చేస్తామని చెప్పినా అమలు చేయలేదని పేర్కొన్నారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచిందని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వచ్చిందన్నారు. దళితుల మైనార్టీల హక్కులను హరించే విధంగా సీ ఏ ఏ ఎన్ ఆర్ సి చట్టాలు తీసుకొచ్చిందన్నారు. ప్రశ్నించి పోరాడే, ఉద్యమించే వారిపై నిర్బంధాలను ప్రయోగిస్తూ వచ్చిందన్నారు. ప్రజా హక్కులను కాల రాస్తుందన్నారు. ఫాసిస్టు విధానాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన మోడీ ప్రభుత్వాని ఓడించాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లొట్టి గోవిందు, మాదారం నరసింహులు, కే మల్లేష్, ఎల్లప్ప గోవర్ధన్ రెడ్డి, బోయ రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరుడు చూయించిన .. మార్గంలో నడుచుకోవాలి

- కొత్తకోట సిద్ధార్థ రెడ్డి

క్రిష్ణా : మహనీయుడు బసవేశ్వరుడు చూపించిన మార్గంలో ప్రతిఒక్కరూ నడుచుకోవాలని మక్తల్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకోట సిద్దార్థరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణ మండలంలోని హిందూ పూర్ గ్రామంలో బసవేశ్వరస్వామి జయంతి సందర్భంగా ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బసవేశ్వరుడు సమా జానికి చేసినా సేవలతో మహాత్ముడిగా నిలిచా రన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం నడుచుకోవాలన్నారు. మనుషులంతా ఒక్కటేనని, స్త్రీ పురుష భేదం లేదని, శ్రమను మించిన సౌం దర్యం లేదని, భక్తి కన్నా సత్ప్రవర్తనే ముఖ్యమని వీరశైవ సంప్రదాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన సాంఘిక విప్లవకారుడు బసవేశ్వరుడు అని.సర్వ మానవ సమానత్వాన్ని ప్రబో ధించిన విశ్వగురువుగా అందరి హృదయాల్లో బసవేశ్వరుడు చిరస్థా యిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ వెంకట్ రెడ్డి పూర్ణిమ పాటిల్, మాజీ సర్పంచ్ లక్ష్మి నారా యణ్ గౌడ్, మాజీ మార్కెట్ చేర్మెన్ రాజప్ప గౌడ, పిట్టల సిద్దప్ప, శివరా జప్ప, పల్లె సురేష్, శంకర్ గౌడ, నాగేంద్ర, అన్వర్,షేక్ సర్ఫరాజ్, నాగరాజు గౌడలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సజావుగా పోలింగ్ నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నారాయణపేటటౌన్ : ఈ నెల 13న కొనసాగనున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సెక్టోరల్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. మీటింగ్ హాల్ లో శుక్రవారం డిస్ట్రిబ్యూషన్, పోల్ పెర్సెంటేజ్, రిసెప్షన్‌పై ఎన్నికల సెక్టోరల్ అధికారులకుసిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రి యకు సంబంధించి సెక్టోరల్ అధికారులు, సిబ్బంది నిర్వర్తిం చాల్సిన విధులు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఇదివరకు కూడా ఇవే బాధ్యతలను నిర్వర్తించాం కదా అనే భావనతో విధులను ఎంతమాత్రం తేలికగా తీసుకోకూడదని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలు సూచించారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిస్తూ నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఈ.వీ.ఎంల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, పక్కాగా నిబంధనలు పాటించాలని అన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందే ఉదయం ఏడు గంటలకు మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని, పోలింగ్ బృందంలోని అధికారులు, సిబ్బంది అందరూ హాజరయ్యారా లేదా అన్నది చూసుకోవాలని, పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రిని సక్రమంగానే అందించారా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. అదనపు పోలింగ్ సామగ్రిని తమ వద్ద అందు బాటులో ఉండేలా సెక్టోరల్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందించిన బ్యాలెట్ యూనిట్లు, వీవీ.ప్యాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవడం, చెక్ చేయడం వంటివి చేయకూడదని అన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ ప్రారంభం అయ్యేలా చూడాలని, ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి మాక్ పోల్ జరిపించాలని సూచించారు. మాక్ పోల్, పోలింగ్ ప్రక్రియల సందర్భంగా ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, సెక్టోరల్ అధికారులు వెంటనే స్పందించి తమ వద్ద రిజర్వ్ లో ఉంచిన యూనిట్లను సమకూర్చాలని సూచించారు. యూనిట్లు మార్చడానికి ముందు ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందాన్ని సంప్రదించి వారికి సమస్యను వివరించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని వెంటదివెంట ఎస్ కోర్ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. 17-సి డాక్యుమెంట్, పీ.ఓ డైరీ, విజిట్ షీట్, మాక్ పోల్ సర్టిఫికేట్, 17 కాలమ్ ప్రొఫార్మా వంటివి తప్పులు లేకుండా సక్రమంగా పూరించేలా పరిశీలన జరపాలన్నారు. పోలింగ్ ముగిసిన మీదట ఈవీఎంలను జాగ్రత్తగా రిసెప్షన్ సెంటర్లకు చేర్చాలని, వాటిని సరిచూసుకుని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచే వరకు సెక్టోరల్ అధికారులు అక్కడే అందుబాటులో ఉండాలని సూచించారు. వెయ్యి ఓటర్లు ఉన్న దగ్గర ఒక ఓపీఓ అదనంగా రిజర్వులో ఉంచుతారని తెలిపారు. సెక్టోరియల్ వైజ్ గా ఒక ఏపీఎం రిజర్వ్ గా తీసుకుని వాహనాలు బస్సులలో బయలుదేరుతారని తెలిపారు. వెబ్ కాస్టింగ్ వారి అటెండెన్స్ తీసుకోవాలన్నారు. 13న ఉదయం 5:30 కు మార్క్ పోలింగ్ ఏజెంట్ లో సమక్షంలో నిర్వహించాలని అన్నారు. మాకు పోల్ నిర్వహించాక సెక్టోరియల్ అధికారి పర్యవేక్షణలో సర్టిఫికెట్ అందజేస్తారని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ పూర్సయ్యాక రిసెప్షన్ కేంద్రాలలో జనరల్ కౌంటర్ స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తారని వాటిలో బి యు సి యు చెక్ లిస్ట్ ద్వారా అప్పగిస్తారని వాటిని ఊటుకూరు తహసీల్దార్ చూసుకోవాలని అన్నారు. సెక్టోరల్ ఆఫీసర్లు తమ పరిధి లోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందుగానే క్షేత్రస్థాయిలో సందర్శించి, మౌలిక వసతులను పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పీ.ఎస్ లో టెంట్లు సరిపడా వేశారా లేదా అన్నది గమనించాలని, ఓటర్లు క్యూలో నిల్చునే ప్రాంతమంతా కవర్ అయ్యేలా టెంట్ ఉండాలన్నారు. తాగునీరు, టాయిలెట్, విద్యుత్ వసతి, ఫ్యాన్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హితవు పలికారు. పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన టేబుళ్లు, కుర్చీలు, ఇతర ఫర్నీచర్ సమకూర్చుకున్నారా అన్నది పరిశీలించాలని, ర్యాంపు సరిగా ఉండేలా, వీల్ చైర్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల, జిల్లా అధికారులు తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



కూటమి అభ్యర్థిని గెలిపించండి : సీపీఐ

నవతెలంగాణ - నాగర్ కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ ఓటర్‌ను కోరారు. శుక్రవారం ఇంద్రకల్ గ్రామ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు వీధుల గుండా ఇంటింటికీ, షాప్ టు షాప్ కు వెళ్లి ఇండియా కూటమి అభ్యర్థి మల్లు రవికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైల్వే మార్గానికి, అదేవిధంగా కొల్లాపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట, వనపర్తి, గద్వాల, అలంపూర్, కల్వకుర్తి పార్లమెంటు నియోజకవర్గం వ్యాప్తంగా సిమెంటు, కాగిత పరిశ్రమలను నెలకొల్పే అవకాశం ఉందని, పారిశ్రామిక వాడలను తీసుకురావాలంటే కచ్చితంగా దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే తప్ప, వేరే పార్టీ ద్వారా అమలు కావని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 11 గ్యారెంటీలను, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 6 గ్యారంటీలను మొత్తంగా 11 గ్యారెంటీలను అమలు చేసి, ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. మనం భారత రాజ్యాం గాన్ని, హక్కులను కాపాడుకోవాలని, దానికోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, కలిసికట్టుగా కాంగ్రెస్ అభ్యర్థులకు గెలుపు కోసం కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మారేడు శివశంకర్, నాగర్ కర్నూల్ పట్టణ కార్యదర్శి కపిలవాయి, గోపి చారి, ప్రజా సంఘాల నాయకులు చినపాక శ్రీనివాసులు, కేశమల, శివకృష్ణ, నరేష్, నితిన్, బాల పేరు, మహిళా సభ్యురాలు కర్నే మ ల్లమ్మ, హుస్సేను, వెంకటయ్య పాల్గొన్నారు.

ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయి..

- మహబూబ్‌నగర్ పార్లమెంట్ డీఎస్పీ అభ్యర్థి గంట్లవెల్లి రాకేష్



మక్తల్ : వివిధ రాజకీయ పార్టీలు బీసీ ,ఎస్సీ ఎస్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని మహబూబ్ నగర్ పార్లమెంటు డీఎస్పీ అభ్యర్థి గంట్లవెల్లి రాకేష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం ధర్మస మాజ్ పార్టీ అభ్యర్థి గంట్లవెల్లి రాకేష్ పర్యటనలో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ నియో జవర్గం మక్తల్ మండల్ మంతన్ గౌడ్ సంగం బండ మాధ్వార్ ఉప్పరపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటిదాకా బీసీ ,ఎస్సీ ఎస్టీలను ఓటు బ్యాంకు గానే అగ్రవర్ణ పార్టీలు చూస్తున్నాయన్నారు. బీసీ కులగన పేరుతో రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బీసీ కులగణనకు కట్టుబడి ఉన్నం అంటున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎలక్షన్లో తెలంగాణలో ఎందుకు ఓకే టికెట్ ఇచ్చిందని, మిగతా పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీలు లేరా అని అన్నారు. అనంతరం మక్తల్ నియోజకవర్గం ఇన్‌చార్జీ దశరథ్ అడ్వకేట్ మాట్లాడుతూ ఇప్పటిదాకా సాగునీరు తాగునీరు, మెరుగైన వైద్యాన్ని అందించిన పాపాన ఏ పార్టీ పోలేదని అన్నారు. జిల్లా కన్వీనర్ డేవిడ్ వచ్చే జెడ్పీ ,మండల పరిషత్, స్థానిక ఎన్నికలకు బీసీ ఎస్టీలు ధర్మసమాజ్ పార్టీని ఆదరించాలని కోరారు. జిల్లా కోకన్వీనర్ ఈశ్వర్ మక్తల్ మండల నాయకులు శివరాజ్ , కుర్మయ్య , బాలు ,నాగప్ప ఉట్కూర్ మండల నాయకులు గోపాలకృష్ణ వేణు కృష్ణ నర సింహ మూర్తి నరసింహ ఆంజనేయులు జిల్లా మీడియా కన్వీనర్ కర్ని బాల రాజ్ ,అనంతరం మక్తల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

బీసీ నేత ఆర్ కృష్ణయ్యపై ..దాడి అమానుషం

- జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ , నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు పిడికిళ్ల శ్రీనివాసులు

కందనూలు : బీసీ నేత ఆర్ కృష్ణయ్య పై రాయితో దాడి చేయడం పై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు పిడికిళ్ల శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం బీసీ కార్యాలయంలో బీసీ సంఘాల సమావేశంలో కాళ్ల నిరంజన్ పిడికిళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ నిన్న గురువారం రోజున జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ లోని వైయస్సార్సీపి పార్టీ నుండి మద్దతుగా ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాట్లాడుతున్న సందర్భంలో కొందరు గుర్తు తెలియని దుండగులు రాయితో దాడి చేయడంతో ఆర్ కృష్ణయ్య వీపు పై గాయం కావడం జరిగింది, రాయి విసిరిన నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఈ దాడి యావత్ బీసీ సమాజం పైన జరిగిన దాడిగా భావించాల్సి ఉంది అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, విమర్శలు ప్రతివిమర్శలు చేసుకోవాలి కానీ ఇలా రాళ్ల దాడులు చేసి ప్రాణాలు తీసేంతవరకు కుట్రపూరిత రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు, ఆర్ కృష్ణయ్య 50 సంవత్సరాలుగా బీసీ ఉద్యమాన్ని పరిచయం చేసి ఎంతోమంది బీసీ ఉద్యమకారులను నాయకులుగా తయారు చేసి బీసీలు లేకపోతే రాజకీయ మనుగడ లేదని చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఉండాలని జనామ దామాషా ప్రకారం బీసీ కులగణన జరగాలని ఎన్నో పోరాటాలు చేసి అధికారంలో ఉన్న ప్రభుత్వాల నుండి ప్రజలకు గాని, విద్యార్థులకు గాని, ఉద్యోగస్తులకు గాని ఇలా అన్ని వర్గాలకు సంబంధించి ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు నిధులు ప్రజలకు చేరే విధంగా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు, అలాంటి గొప్ప వ్యక్తిపై దాడి చేయడం చాలా దారుణం అన్నారు, నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్. జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు తిరుపతయ్య సుధాకర్ గౌడ్ . రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్ నాయకులు కొత్త శ్రీనివాసులు గంగోజి మంగలి నిరంజన్ కృష్ణయ్య తదితరులు ఖండించారు.

ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించండి

- జటప్రోల్ స్వేరో యూనియన్



పెంట్లవెల్లి : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం జటప్రోల్ గ్రామంలో స్వేరోస్ యూనియన్, సంపంగి మద్దిలేటి తదితరుల ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా స్వేరో టీమ్ నెంబర్ ఆర్ఎస్పీ ప్రధాన అనుచరుడు మేకల రవీందర్ ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రచారంలో భాగంగా పలువురితో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలను నమ్మించి మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీకి మాదిగలంతా కలిసి బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చిందని మాదిగ సామాజిక వర్గానికి ప్రత్యేకంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంపీ స్థానాల్లో ఒక్క ఎంపీ స్థానాన్ని మాదిగలకు ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డి నీచ రాజకీయమంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మాదిగలంతా కలిసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. అలాగే మల్లు రవి స్థానికుడు కాదని ఆయన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాలమూరు బిడ్డ అని అనుక్షణం అందుబాటులో ఉంటారని ప్రజల సమస్యపై పార్లమెంటులో కొట్లాడుతారని ఆయన అన్నారు. మనందరం మే 13న జరిగేటటువంటి లోక్‌సభ ఎన్నికల్లో సీరియల్ నెంబర్ ఒకటిపై ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రధాన స్వేరో టీం గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి :ఎమ్మెల్యే



అమరచింత: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుప ునిచ్చారు. శుక్రవారం అమరచింతలోని కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పార్ల మెంటు ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొని ఇంటింటికి తిరిగి వెళ్లి ఓటర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను అవగాహన కల్పిం చేటట్లు తెలియజేయాలని కోరారు. కార్యకర్తలందరూ ఎన్నికల ప్రచారం ముగుస్తున్న తరుణంలో అందరూ వాడవాడలో తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక..

అమరచింత మున్సిపాలిటీ లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు, గిరిజన సంఘం నాయకులు భారీగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మైనార్టీ నాయ కులకు, గిరిజన నాయకులకు కాంగ్రెస్ కండువాలను కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కల్లుగీతా సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్య దర్శి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నాయకులు తౌఫిక్, పోసిరి గారి విష్ణు, ప్రకాశం, లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనజాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ఆత్మకూరు : నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జనజాతర కార్యక్రమానికి ఆత్మకూరు మండల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నియోజకవర్గ యువజన సం ఘం నాయకులు తులసిరాజు, నాయకుల రఫీక్, వెంకటేష్ ,సతీష్, అంజి, ఈర్లదిన్నె శ్రీనివాసులు, టాకీ అంజనేయులు, నరసింహులు గౌడ్, మాబ న్న మహిముద్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

కారు గుర్తుకు ఓటేసి.. ప్రవీణ్ కుమార్‌కు గెలిపించండి

- సింగిల్ విండో అధ్యక్షులు రంగారెడ్డి



ఇటిక్యాల : ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ఆదేశాల మేరకు.. ఎర్రవల్లి మండ లంలోని ధర్మవరం గ్రామంలో బీ ఆర్ఎస్ నాయకులు , సింగల్ విండో అధ్యక్షులు రంగారెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఇంటి ంటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, నేటికీ హామీలు అమలు చేయలేదని సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి గ్రామ ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసినాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమారులు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత



గట్టు : మండలంలోని ముచ్చోనిపల్లి గ్రామానికి చెందిన రైతు ఈరన్న గత నెల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. రైతు బీమా కింద మంజూరైన రూ. 5 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యురాలైన భార్య సుజాతకు ఎంపీపీ విజయ్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహులు, చిన్నగోవిందు, బీఆర్ఎస్ నాయకులు చిన్న వెంకట రాములు, సోమశేఖర్,లక్ష్మన్న , గురన్న, దాసరి రాములు, కర్రెప్ప , నరసింహులు, శేషాద్రి , వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియను.. సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు రుచేశ్ జైవన్షి అన్నారు. ఈ నెల 13న పోలింగ్ సందర్భంగా జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించేందుకు శుక్రవారం గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి సంతోష్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ తో కలిసి పరిశీలించారు. ఇప్పటికే సెక్టోరియల్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి పోలింగ్ ప్రక్రియపై శిక్షణ కార్యక్రమాలతో పాటు, అవగాహన కల్పించడం జరిగినందున ఎలా ంటి తప్పిదాలకు అవకాశం లేకుండా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి సకాలంలో అందజేసి రూట్ల వారీగా పోలింగ్ బూత్‌లకు చేరుకునేలా చూడాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం అక్కడి స్ట్రాంగ్ రూములను, పోలింగ్ సిబ్బందికి అందజేసే మెటీరియల్‌ను అధికారులు పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గల 228, 229, 230 పోలింగ్ బూత్‌లను అధికారులు పరిశీలించారు.

అనుమతి ఉంటేనే ప్రకటనలు ..



ఎంసీ ఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదనీ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ బీ.ఎం. సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు.. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజు, పోలింగ్‌కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురి ంచకూడదని పేర్కొన్నారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు ఎవరైనా ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దర ఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలన్నారు. లేని పక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం.. అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టే అవకాశం ఉందన్నారు. ఈ నెల 12, 13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ..

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి బి.యం సంతోష్ తెలిపారు . జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గద్వాల సెగ్మెంట్, డీపీఆర్ ఓ కార్యాలయంలో ఆలంపూర్ సెగ్మెంట్ కు సంబంధించి ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 3,787మంది పోస్టల్ ఓట్లు వేయగా నియోజకవర్గం వారీగా పోస్టల్ బ్యాలెట్‌ఓటింగ్ గద్వాల్ సెగ్మెంట్ లో -2,111మంది, అలంపూర్ సెగ్మెంట్ లో -1,676 మంది ప్రభుత్వ ఉద్యోగాలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, సాఫీగా, నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

బీజేపీని ఓడించండి : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశంలో పేదరికం తగ్గాలంటే బీజేపీని ఓడించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా గద్వాల పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు, ఉపాధి కూలీలు, భవన నిర్మాణ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత ర్జాతీయ సంస్థ ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం.. దేశంలోని 100 కోట్ల జనాభా పౌష్టికాహారం తీసుకునే స్థితిలో లేరని నివేదికలో పేర్కొందని అన్నారు. కేంద్రప్రభుత్వం తప్పుడు లెక్కల ద్వారా పేదరికం తగ్గించి చూపే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ ఆకలి సూచీలో 125 దేశాలతో పోలిస్తే మనం 111వ స్థానంలో ఉండాల్సిన దౌర్భాగ్యస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. తలసరి ఆదాయంలో 213 దేశాలలో భారతదేశం 147వ స్థానంలో ఉండడానికి గల కారణాలు ఏంటో తెలియజేయాలని అన్నారు. ప్రపంచ జీడిపిలో భారతదేశం ఐదో స్థానంలో ఉందని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం నేటికీ సరైన ఆహారం లేక దేశంలో అసమానతలు ఎందుకు పెరిగాయో సమాధానం చెప్పాలని అన్నారు. కార్మికులు, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రజల చేతిలో ఆదాయం ఉండకుండా వారి కొనుగోలు శక్తిని పెంచకుండా పేదరికం ఏ విధంగా తగ్గుతుందని ప్రశ్నించారు.ఆర్.బీ.ఐ మాజీ గవర్నర్లు ఆర్థికవేత్తలు పేదరికం అసమానతల గురించి ప్రభుత్వం దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సంపదని కేంద్రీకృతం చేసి పేదరికం పెంచు తున్న బీజేపీని ఓడించి.. ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సీఐటీయూ నాయకులు గజేంద్ర, తిరుపతి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ , బీఆర్ఎస్‌లను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలపై పెను బారాలను మోపుతూ మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న బీజేపీని, బీజేపీకి లోపాయికారిగా మద్దతు ఇస్తున్న బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి అన్నారు. శుక్రవారం రాజోలి మండల కేంద్రంలో వివిధ రంగాల కార్మికులతో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా దేశంలో బీజేపీ నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోలు , డీజిల్ , వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తూ దేశ సంపద మొత్తం లూటీ చేస్తున్నదని విమర్శించారు. కార్మిక వర్గం సాధించుకున్న అనేక హక్కులను రద్దు చేస్తూ కార్మిక చట్టాలను పూర్తిగానిర్వీర్యం చేసిందని అన్నారు. అవినీతిలో బీజేపీ నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఎలక్ట్రోరల్ బాండ్ల ద్వారా పెట్టుబడిదారుల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసిందన్నారు . బాండ్ల ద్వారా వచ్చిన డబ్బులో సగానికి పైగా బీజేపీకే వచ్చాయని అన్నారు. సమస్యలపై ప్రజలు





తిరుగుబాటు చేయకుండా అణిచి వేసేందుకు మతం, కులం పేరుతో ప్రజల మధ్య విభజన సృష్టిస్తుందని పేర్కొన్నారు. అవినీతి మతోన్మాద బీజేపీని ఓడించి మోడీకి తగిన లో బీజేపీకి లోపాయికారిగా పనిచేస్తున్న బీఆర్ ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం బీజేపీని ఓడించండి దేశాన్ని రక్షించండి అనే బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రా జోలు, మండల కార్యదర్శి విజయ్ కుమార్ , సీఐటీయూ నాయకులు లక్ష్మన్న, జ యన్న, తిక్కన్న, సౌలు రాజు తదితరులు పాల్గొన్నారు.

అయిజ : అయిజ మండలం వెంకటపురం గ్రామంలో శుక్రవారం హమాలీ కార్మికులతో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా దేశంలో బీజేపీ నిత్యావసర వస్తువుల ధరలు ,పెట్రోలు, డీజిల్ , వంట గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపిందని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పెట్టుబడిదారుల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు.అవినీతి మతోన్మాద బీజేపీని ఓడించి మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఇండియా కూటమిలో భా గమైన కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజ కవర్గం డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీని ఓడించండి.. దేశాన్ని రక్షించండి అనే బుక్ లెట్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ హమాలీ సంఘం నాయకులు మౌలాలీ,లక్ష్మన్న, సుధాకర్, లోకన్నా పాల్గొన్నారు.

మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ ఇన్‌చార్జీ సరితా తిరుపతయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండారి భాస్కర్ , నాయకులు

ధరూర్ : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సరితా తిరుపతయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధి కూలీలతో వారు మాటాడారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి ప్రజలకు అందేవిధంగా చూస్తా మన్నారు. జిల్లా ధరూర్ మండలంకేంద్రంలోని హరిజన వాడలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బండ్ల లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి లక్ష్మీదేవమ్మ మాట్లా డుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు.పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే మండ లంలోని బూరెడ్డిపల్లె, ఓబులోనిపల్లి, మర్లబీడు, కోతులగిద్దె గ్రామాలలో





ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఆయా కార్యక్ర మాల్లో.. కాంగ్రెస్ నాయకులు వెంకట్రామరెడ్డి, మధుసూదన్ , బాబు, మాజీ జెడ్పీటీసీ కర్రెన్న, ఉప సర్పంచ్ సవరన్న , వెంకటేష్ నాయుడు , వాహిద్ , జాకీర్ , రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి , కురువ శ్రీనివాసులు , సంకట నాగరాజు , గోసి గోవిందు, రాములు, శ్రీనివాసులు , గోవర్ధన్, లా జర్, దేవన్న, దేవదాసు, హనుమంతు, రాజారెడ్డి. మాజీ జెడ్పీటీసీ కారెన్న, జాకీర్, ఉపసర్పంచ్ సవరాన్న, వార్డ్ మెంబర్ వెంకటేష్, బోయ మల్లి, చాకలి రవి, లాలన్న, ధరూర్ మండల అధ్యక్షుడు సీ.రా ముడు, రమేష్ రెడ్డి, బండ్ల ఆనంద్ రెడ్డి. మహేష్. కొతులగిద్దె మాజీ సర్పంచ్ రంగన్న.కరెప్ప, ఉపాధి కూలీలు, ధరూర్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి..

జెడ్పీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జెడ్పీటీసీ పద్మవెంకటేశ్వర్‌రెడ్డి, హాస్పిటల్ శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, జాంపల్లి భరత సింహారెడ్డి, పాగుంట అశోక్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి..

గట్టు : మండలంలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అలాగే మండ లంలో మాచర్ల గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జోగులాంబ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు.. మాచర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాచర్ల మాజీ సర్పంచ్ గుంద్రాతి వరలక్ష్మి , వెంకట స్వామి గౌడ్ , జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు ప్రజలకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు, గత ప్రభుత్వాం 10 సంవత్సరాలలో ఏమీ అభివృద్ధి చేశారో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర మంతట మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకే వంట గ్యాస్ , 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసినట్లు వివరించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రైతుల అకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమ అవుతాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీ.వీ నరసింహ , ఏ నర్మద , మండల కార్యదర్శి ఆంజనేయులు , శాఖ కార్యదర్శి ఊరుకొందు , నాయకులు నారాయణ, నరసింహులు, రెడ్డప్ప , యేసన్న, ఎంపీటీసీ బొజ్జన్న నాయుడు , కాంగ్రెస్ నాయకులు కొండన్న గౌడ్, ఎం రంగనాథు నాగేల్ అప్పన్న , బోయ బత్తలయ్య , కురువ రాయచూరు రాముడు, వై. హనుమంతు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుల్లయ్య గంగయ్య, యేసు , రాజు, గద్వాల్ పెద్ద నాగప్ప వైజంబయ్య పొరవంజి జే మీసు బొడ్డు చిన్నన్న వై చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ తనను ఆహ్వానించి.. మోసం చేసింది

- బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతు
- మాజీ ఎంపీ మంద జగన్నాథం



ఇటిక్యాల : కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని, బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా తనను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించి మోసం చేసిందని మాజీ ఎంపీ మంద జగన్నాథం అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుతో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు బేషరతుగా మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవల్లి మండలంలోని కొండేర్ గ్రామంలోని నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీగా నాలుగు సార్లు ఎన్నికై ప్రజల సేవలు అందించానని తెలిపారు. రాష్ట్ర విభజనలో ఎంపీగా ఉండి పోరాటం చేసి రాష్ట్ర ఏర్పాటుకు భాగ్య స్వామినయ్యానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న నన్ను కాంగ్రెస్ పార్టీ పిలిచి పార్టీలోకి ఆహ్వానించి మోసం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి పాలన, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కు నక్కకు నావలోకానికి ఉన్నంత తేడా ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయని, ఇచ్చిన హామీలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అక్కడే అన్న చందంగా ఉందని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు తమ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక మంలో ఎంపీటీసీ బొట్టు బిల్ల వీరన్న , ఏకాంత తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ప్రచారం

- ఓట్ల వేటలో ప్రధాన పార్టీలు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలో సార్వత్రిక సమరం 2024 తుది దశకు చేరుకుంది. శనివారంతో ప్రచారం ముగియనుంది. ప్రచారానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండటంతో అభ్యర్థులు సమయం లేదు మిత్రతా అంటూ శ్రేణులను ఓటర్ల చెంతకు పరుగులు పెట్టిస్తున్నారు. పాంప్లెట్లు, న్యూస్ పేపర్లు,బ్రోచర్లు వంటి ప్రచారాలతో పాటు, సోషల్ మీడియా డిజిటల్ మీడియాని విస్తృతంగా ప్రచారానికి వినియోగిస్తున్న సందర్భాలు లేకపోలేదు. డిజిటల్ స్క్రీన్ లతో వాహనాలు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు. ఐ వీ ఆర్ ఎఫ్ కాల్స్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. నాయకులు తమవంతు ప్రచా రాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఉపాధి కూలీల దగ్గరకు ఇంటింటికి తిరుగుతూ ఓటు తమకే వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఇప్ప టికే సేకరించిన నాయకులు వారిని రప్పించి ఓటు బలాన్ని పెంచుకోవాలనే యోచనలో ఉన్నారు. ఇప్పటికే గ్రామానికి ఇద్దరు చొప్పున బాధ్యులను నియ మించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పడిన ఓట్ల ఆధారంగా, ఆయా ప్రాంతా లపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఓటర్లు ఎక్కడుంటే అక్కడికే వెళ్లి ఒక్కో ఓటరుకు ప్రత్యేకంగా సమయమిచ్చి తమవైపు తిప్పుకునే విధంగా చేయాలని గ్రామస్థాయి నేతలను ఆదేశిస్తున్నారు.

కాంగ్రెస్, బీజేపీలు దొందు దొందే : జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్

మదనాపురం : ప్రజలను నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్, బీజేపీలు దొందు దొందేనని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మదనాపురం మండ లంలోని కొన్నూర్, నర్సింగపురం,నెల్విడి గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలను అభివృద్ధి చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పట్టించుకోకుండా ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్లు చెత్తచెత్తగా గ్రామాలను తయారు చేశారంటూ ఆరోపించారు. శానిటేషన్ సమస్యలు కనబడుతున్నా కూడా నేతలకు ప్రచార ఆర్భాటాల పైనే అత్యాశలు ఉన్నాయన్నారు.అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్న ప్రజలను చూసి జనాలు లేకుంటే ఎక్కడ ఫెయిల్ అవుతామోనని మరీ ఉపాధి పనులను బంద్ చేసి పార్టీల సేవలకు వాడుకోవడం దారుణమన్నారు.రేవంత్ సర్కారులో ఆరు గ్యారంటీలు లేవు, సంక్షేమం లేదన్నారు. బీజేపీ అయితే ఇంతవరకు ఏమి చేయలేదని.. ఇప్పుడు చేస్తామని హామీలను మరీ అతికేటట్లు వివరిస్తున్నారన్నారు. అలాంటి కాంగ్రెస్, బీజేపీల మాటలు వింటే మొదటికే మోసం రావడం ఖాయమని, ప్రజలు ఆలోచించి సంక్షేమం కోసం ఆరాటపడే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

